teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

## నేడు ప్రారంభంకానున్న ఐపీఎల్- 2025 సీజన్

తొలి తలబడునున్న రాయల్ చాలెంజర్స్, కోల్‌కతా నైట్ రైడర్స్



02

ములుగు | సంపుటి : 03 | సంచిక : 309 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 22 మార్చి 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## పదవ తరగతి పరీక్షల్లో తొలిరోజే గందరగోళం

రెండు గంటలు ఆలస్యంగా మొదలైన పరీక్ష

పరీక్షల్లో బయటపడ్డ అధికారుల నిర్లక్ష్యం

తెలుగు పేపర్‌కు బదులు హిందీ పేపర్ జారీ



తెలంగాణలో పదో తరగతి పరీక్షలు మొదలయ్యాయి. అయితే పరీక్షలు ప్రారంభమైన తొలిరోజే గందరగోళం నెలకొంది. పరీక్షల్లో అధికారుల నిర్లక్ష్యం బయటపడింది. ఒక ప్రశ్నా పత్రానికి బదులు మరో ప్రశ్నాపత్రం ఇవ్వడంతో పరీక్ష రెండు గంటలు ఆలస్యంగా మొదలైంది.

తెలంగాణ బ్యూరో, మార్చి 21 (తీన్మార్ న్యూస్): తెలుగు పేపర్కు బదులు విద్యార్థులకు హిందీ పేపర్ ఇచ్చిన ఘటన సంచలనం రేపింది. ఒక సబ్జెక్టు ప్రిపేర్ అయితే మరో సబ్జెక్ట్ పేపర్ రావడంతో విద్యార్థులు ఒకింత ఆందోళనకు గురయ్యారు. మంచిర్యాల లోని బాయ్స్ హై స్కూల్లో జరిగిన ఈ ఘటనలో తెలుగు పేపర్ కు బదులు హిందీ పేపర్ వచ్చింది గమనించకుండా సెంటర్


మిగతా 2 లో



# తెలంగాణలో పలుచోట్ల వర్ష బీభత్సం


రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురిసిన వడగండ్ల వాన

వర్షాలు కురుస్తుండగా భారీగా తగ్గుముఖం పట్టిన ఉష్ణోగ్రతలు



02

తెలంగాణలో పలుచోట్ల వర్ష బీభత్సం సృష్టించింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో శుక్రవారం వడగండ్ల వాన కురిసింది. ద్రోణి ప్రభావంతో వర్షాలు కురుస్తుండగా ఉష్ణోగ్రతలు భారీగా తగ్గుముఖం పట్టాయి. మంచిర్యాల, కొమురంభీం, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో శుక్రవారం సాయంత్రం వడగండ్ల వాన కురిసింది.




02

## బొగ్గు ఉత్పత్తిలో బిలియన్ టన్ను మైలురాయిని దాటిన భారత్

ఈ నేపథ్యంలో ప్రశంసించిన ప్రధాని మోదీ



02

## ప్రయాణికులకు మెట్రో యాజమాన్యం భారీ శుభవార్త

ఐపీఎల్ సీజన్ ప్రారంభం వేళ మెట్రోరైలు సమయం పొడిగింపు

## కవిత వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన మంత్రి సీతక్క

మీ కుటుంబమే పరువు తీసిందంటూ మండిపడ్డ మంత్రి

కరప్షన్‌కి కేరాఫ్ అడ్రస్ బీఆర్ఎస్

బీఆర్ఎస్ పై తీవ్ర విమర్శలు గుప్పించిన మంత్రి సీతక్క




హైదరాబాద్, మార్చి 21 (తీన్మార్ న్యూస్): సీఎం రాష్ట్రం పరువు తీస్తున్నారంటూ శాసనమండలిలో కవిత చేసిన వ్యాఖ్యలపై మంత్రి సీతక్క ఘాటుగా స్పందించారు. మీ కుటుంబమే పరువు తీసిందంటూ కవితపై మండిపడ్డారు. మాకు ఢిల్లీ వ్యాపారాలు తెలియవు. ఢిల్లీ వ్యాపారాలతో రాష్ట్రం పరువు తీసింది మీ కుటుంబమే కాంగ్రెస్ పార్టీది త్యాగాల చరిత్ర. కరప్షన్‌కి కేరాఫ్ అడ్రస్ బీఆర్ఎస్. మహిళలకు అడుగడుగున

మిగతా 2 లో



## సీఎం రేవంత్‌రెడ్డితో ఎమ్మెల్యే హరీష్‌రావు భేటీ

ప్రొటోకాల్ పాటించడం లేదని ఫిర్యాదు చేసినట్లు సమాచారం

హైదరాబాద్, మార్చి 21 (తీన్మార్ న్యూస్): సీఎం రేవంత్‌రెడ్డితో శుక్రవారం మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు భేటీ అయ్యారు. ఆయన వెంట పద్మారావు, మాజీ మంత్రి మల్లారెడ్డి ఉన్నారు. సీఎంతో అరగంటకు పైగా హరీష్‌రావు మాట్లాడారు. నియోజకవర్గాల్లో ప్రొటోకాల్ పాటించడం లేదని

మిగతా 2 లో

## శాలువాలు, బొకేలపై మంత్రి కొండా సురేఖ కీలక నిర్ణయం

కలవడానిక వచ్చే వారు బొకేలు, శాలువాలు తీసుకురావొద్దు

వాటికి పెట్టే ఖర్చు తిండి లేని అభాగ్యులకు ఉపయోగించాలని సూచనలు

ఈ మేరకు అటవీ, దేవాదాయ శాఖ అధికారులకు ఆదేశాలు

హైదరాబాద్, మార్చి 21 (తీన్మార్ న్యూస్): ప్రముఖులను కలవడానికి వెళ్లినప్పుడు ఎవరైనా బొకేలు, శాలువాలు తీసుకెళ్లడం కామన్. కలిసిన వెంటనే బొకేలతో పలకరించుకోవడం, శాలువాతో సత్కరించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో శాలువాలు, బొకేలపై

మిగతా 2 లో





## సీఎం రేవంత్‌రెడ్డితో నాబార్డ్ చైర్మన్ షాజీ కేవీ భేటీ

ఆర్ఐడీఎఫ్ కింద రుణాలు అందించాలని కోరిన సీఎం

హైదరాబాద్, మార్చి 21 (తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో నాబార్డ్ చైర్మన్ షాజీ కేవీ శుక్రవారం భేటీ అయ్యారు. ఆర్ఐడీఎఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు అందించాలని నాబార్డు చైర్మన్‌ను సీఎం కోరారు. మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వాలని సీఎం కోరారు. కో-ఆపరేటివ్ సొసైటీలను బలోపేతం చేయాలని, కొత్తగా మరిన్ని కో-ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేయాలని నాబార్డు

మిగతా 2 లో

## లక్షలాది మంది రోగులకు ఎయిమ్స్ ఆశాకిరణం: రాష్ట్రపతి



న్యూ ఢిల్లీ, మార్చి 21 (తీన్మార్ న్యూస్): రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ 49వ స్నాతకోత్సవంలో ప్రసంగించారు. ఆరోగ్య సంరక్షణ, వైద్య విద్య మరియు లైఫ్ సైన్సెస్ పరిశోధనలలో రాణించడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతిని సంపాదించిన సంస్థ AIIMS అని రాష్ట్రపతి అన్నారు. చికిత్స కోసం వచ్చే

మిగతా 2 లో




## బెట్టింగ్ యాప్స్ ద్వారా మృతి చెందిన వారి సంఖ్యపై క్లారిటీ లేదు

మొత్తం 108 ఇల్లీగల్ యూసర్లను బ్లాక్ చేశాం

సైబర్ సెక్యూరిటీ బ్యూరో అడిషనల్ ఎస్పీ ప్రసాద్

02

## కాంగ్రెస్, బీజేపీపై కేటీఆర్ ఆగ్రహం



కూల్చే పనిలో కాంగ్రెస్.. అమ్మే పనిలో కేంద్ర బీజేపీ ఉందని ఎద్దేవా

హైదరాబాద్, మార్చి 21 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కూల్చే పనిలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం. తూకానికి అమ్మే పనిలో కేంద్ర

మిగతా 2 లో



## రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం

బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు వినూత్న నిరసన

హైదరాబాద్, మార్చి 21 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీలు శాసనమండలి ఆవరణలో వినూత్న నిరసన

మిగతా 2 లో

## కొత్త అక్రిడిటేషన్స్‌కు పదిరోజుల్లో మార్గదర్శకాల జారికి అవకాశం


ఒకవేళ ఆలస్యం అయితే మరో మూడు నెలల పాటు పొడిగింపు




02

# తెలంగాణలో పలుచోట్ల వర్ష బీభత్సం

తెలంగాణ బ్యూరో, మార్చి 21 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో పలుచోట్ల వర్ష బీభత్సం సృష్టించింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో శుక్రవారం వడగండ్ల వాన కురిసింది. ద్రోణి ప్రభావంతో వర్షాలు కురుస్తుండగా ఉష్ణోగ్రతలు భారీగా తగ్గుముఖం పట్టాయి. మంచిర్యాల, కొమురంభీం, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో శుక్రవారం సాయంత్రం వడగండ్ల వాన కురిసింది. ఈదురు గాలులు, ఉరుములు-మెరుపులతో కూడిన భారీ వర్షాలకు పలు చోట్ల పంటలు దెబ్బతిన్నాయి. పలుచోట్ల మార్కెట్ యార్డ్స్ లో ఉన్న ధాన్యాలు, మొక్కజొన్న, మిర్చి తడిసిపోయాయి. కాగా శని, ఆదివారాల్లో కూడా ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. మరోవైపు ఏపీలో కూడా రానున్న రెండు రోజులు తేలికపాటి వర్షాలు కురుస్తాయని, తీరం వెంబడి గంటకు 40-50 కిమీల వేగంతో ఈదురు గాలులు వీయనున్నట్టు విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం వెల్లడించింది. పలు జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని మూడు రోజుల అనంతరం రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు మళ్ళీ పెరిగే అవకాశం ఉందని పేర్కొంది.



## లక్షలాది మంది రోగులకు ఎయిమ్స్ ఆశాకిరణం: రాష్ట్రపతి



మొదటి పేజీ తరువాయి

లక్షలాది మంది రోగులకు AIIMS ఒక ఆశాకిరణం అని రాష్ట్రపతి అన్నారు. పారామెడిక్స్ మరియు వైద్యేతర సిబ్బంది సహాయంతో అధ్యాపకులు వెనుకబడిన వారిని మరియు విశేషాధికారులను ఒకే అంకితభావం మరియు సానుభూతితో చూసుకుంటున్నారని అధ్యక్షుడు ముర్ము అన్నారు. 69 సంవత్సరాల ఉనికిలో, విలువలకు నిబద్ధత కారణంగా AIIMS బ్రాండ్ కాల పరీక్షలో నిలిచిందని అధ్యక్షుడు అన్నారు. ఎయిమ్స్ అత్యుత్తమ వైద్య నిపుణులను తయారు చేసిందని, దాని పూర్వ విద్యార్థులు భారతదేశంలోనే కాకుండా విదేశాలలో కూడా వివిధ అగ్రశ్రేణి ఆసుపత్రులు మరియు వైద్య కళాశాలలకు నాయకత్వం వహిస్తున్నారని రాష్ట్రపతి అన్నారు. స్వల్పకాలిక ప్రయోగాలు చేసి నిర్ధారణలకు వచ్చే ఆధునిక వైద్యంలా కాకుండా, ఆయుర్వేదం, యోగా మరియు అనేక సాంప్రదాయ వైద్య విధానాలు మానవ ఆరోగ్యానికి దీర్ఘకాలిక మరియు సమగ్ర విధానాన్ని తీసుకుంటాయని అధ్యక్షుడు ముర్ము అన్నారు.

## శాలువాలు, బొకేలపై మంత్రి కొండా సురేఖ కీలక నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కీలక నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం నుంచి తనను కలవడానిక వచ్చే వారెవరూ బొకేలు, శాలువాలు తీసుకురావొద్దని చెప్పారు. వందలాది, వేలాది రూపాయలు తనకోసం ఖర్చుపెట్టవద్దని కోరారు. వాటికి పెట్టే పైసల్ని తిండి లేని అభాగ్యులకు ఉపయోగించాలని సూచించారు. ఈ మేరకు అటవీ, దేవాదాయ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంత్రి నిర్ణయం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తూ అభినందిస్తున్నారు. అంతకుముందు అడవులను సంరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఓ వైపు ఉన్న అడవులను సంరక్షించుకుంటూనే, మరోవైపు అటవీ సంపదను పెంచేందుకు సమర్పణ, సంకల్పంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం కూడా వనమహోత్సవం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపడుతుందని చెప్పారు. ఇందు కోసం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నదని అన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డితో నాబార్డ్ చైర్మన్ షాజీ కేవీ భేటీ

మొదటి పేజీ తరువాయి

చైర్మన్‌కు రేవంత్ విజ్ఞప్తి చేశారు. స్వయం సహాయక సంఘాల మహిళా గ్రూపులకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని కోరిన సీఎం. ఐకేపీ, గోడౌన్స్, రైస్ మిల్లులను నాబార్డుకు అనుసంధానం చేసి రాష్ట్రంలో మిల్లింగ్ కెపాసిటీ పెంచేందుకు సహకరించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరైన నాబార్డు స్కీమ్‌లు నిధులు మార్చి 31లోగా ఉపయోగించుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. నాబార్డు పరిధిలోని స్కీములన్నింటినీ వచ్చే ఆర్థిక సంవత్సరంలో వీలైనంత ఎక్కువ ఉపయోగించుకోవాలని సీఎం అన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు అందించే సోలార్ ప్లాంట్స్ నిర్వహణను నాబార్డుకు అనుసంధానం చేయాలని సూచించారు. కొత్త గ్రామ పంచాయతీలకు రూరల్ కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కొత్త జిల్లాల్లో కొన్ని డీసీసీబీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి నాబార్డు ఛైర్మన్ ప్రతిపాదించారు.

## బెట్టింగ్ యాప్స్ ద్వారా మృతి చెందిన వారి సంఖ్యపై క్లారిటీ లేదు

తెలంగాణ బ్యూరో, మార్చి 21 (తీన్మార్ న్యూస్): బెట్టింగ్ యాప్స్ కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్యపై సరైన క్లారిటీ లేదు అని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అడిషనల్ ఎస్పీ ప్రసాద్ అన్నారు. 2017 గేమింగ్ యాక్ట్ ప్రకారం తెలంగాణాలో ఆన్లైన్ గేమింగ్ బ్యాన్ అయింది. మొత్తం 108 ఇల్లీగల్ యూసర్లను బ్లాక్ చేశాం. చైనీస్ %బతీశ్రీ%లను ఫాలో కాకుండా అనేక ఇల్లీగల్ %ఖతీం% లను పంపుతున్నారు. ప్రజలకు తమ మొబైల్స్ ద్వారా వచ్చే పాప్ అప్స్ పైనా సైబర్ క్రైమ్ కు ఫిర్యాదు చేస్తే వాటిని బ్లాక్ చేస్తామన్నారు. వేరు వేరు ప్రాంతల నుంచి ఫేక్ జీపీఎస్ ద్వారా జీయో ఫెన్సింగ్ యాక్సెస్ జరుగుతుంది. స్కిల్ గేమింగ్ అని చెప్పే మాటలు అబద్దం ఆన్లైన్ గెమింగ్ ద్వారా నష్టపోయిన ఒక్క గెమింగ్ కంపెనీ లేదని పేర్కొన్నారు. అయితే, గేమింగ్ కంపెనీ ఏర్పాటు చేసిన సాఫ్ట్ వేర్ వారు పన్నిన పన్నాగం మాత్రమే స్కిల్ గేమ్స్, ఆన్లైన్ గేమ్స్ కు దూరంగా ఉండాలి అని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అడిషనల్ ఎస్పీ ప్రసాద్ సూచించారు. స్కిల్ గేమ్, నాన్ స్కిల్ గేమ్స్ తో సంబంధం లేదు. ప్రతి ఆన్లైన్ గేమ్ వలన నష్టాలు ఉన్నాయి. స్కిల్ గేమ్స్, నాన్ స్కిల్ గేమ్స్ పైనా లీగల్ అభిప్రాయాలు తీసుకుని ముందుకు వెళ్తామని చెప్పుకొచ్చారు. భారత చట్టాల ప్రకారం ఇన్ఫ్లుయెన్సర్లపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.

## పదవ తరగతి పరీక్షల్లో తొలిరోజే గందరగోళం

మొదటి పేజీ తరువాయి



నిర్వాహకులు పరీక్ష నిర్వహించారు. ఆ తర్వాత నాలుక్కరుచుకుని విషయాన్ని అక్కడి అధికారులకు తెలియజేయంతో జరిగిన తప్పిదాన్ని గుర్తించారు. వెంటనే మరో పేపర్ తెప్పించి పరీక్ష రాయించారు. అయితే అప్పటికే రెండు గంటలు గడిచిపోయింది. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాయ్స్ హైస్కూల్లో అధికారుల నిర్లక్ష్యం వల్ల రెండు గంటలు ఆలస్యంగా పదో తరగతి పరీక్షలు మొదలయ్యాయి. ఉదయం విద్యార్థులంతా పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష హాల్లో తమకు కేటాయించిన సీట్లలో కూర్చుకున్నారు. పరీక్షలు రాసేందుకు సిద్ధమయ్యాయి. అక్కడి ఇన్విజిలేటర్లు ప్రశ్నాపత్రాన్ని విద్యార్థులకు ఇచ్చారు. అయితే ఆ ప్రశ్నాపత్రాన్ని చూసి విద్యార్థులంతా అవాక్కయ్యారు. ఒక ప్రశ్నాపత్రానికి బదులుగా మరో పేపర్ను అధికారులు పంపిణీ చేశారు. విద్యార్థులు దాన్ని గుర్తించి చెప్పడంతో అధికారులు హైరానా పడ్డారు. హడావుడిగా మరో పేపర్ తెప్పించడంతో దాదాపు రెండు గంటలు ఆలస్యంగా విద్యార్థులు పరీక్ష రాశారు. పరీక్షా సమయం పూర్తయినా విద్యార్థులు బయటికి రాకపోవడంతో తల్లిదండ్రుల ఆందోళనకు గురయ్యారు. కలెక్టర్ సీరియస్ కాగా ఈ విషయం తెలిసి ఎగ్జామ్ సెంటర్కు వచ్చిన జిల్లా కలెక్ట్ కుమార్ దీపక్ విద్యాధికారుల తీరుపై సీరియస్ అయ్యారు. ప్రశ్నాపత్రాల విషయంలో సిబ్బంది నిర్లక్ష్యం, పరీక్ష ఆలస్యంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక ప్రశ్నాపత్రం బదులు మరో పేపర్ రావడంతో వెంటనే విచారణ జరిపి నివేదిక అందించాల్సిందిగా డీఈవోకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. పదో తరగతి పరీక్షల ప్రశ్నాపత్రాల విషయంలో అధికారుల నిర్లక్ష్యం పట్ల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు.

## కవిత వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన మంత్రి సీతక్క

మొదటి పేజీ తరువాయి




అన్యాయం చేసింది బీఆర్ఎస్సే అంటూ సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదటి ఐదు సంవత్సరాల్లో మంత్రి పదవిలో మహిళలు లేరు. మహిళా కమిషన్‌కి సభ్యులు లేరు. మహిళలు పొదుపు చేసుకున్న రూ.1800 కోట్ల అభయ హస్తం నిధులు ఇవ్వలేదు. పావలా వడ్డీ ఇవ్వలేదు. మహిళ సంఘాలకు ఇవ్వాల్సిన రూ. 3700 కోట్ల వడ్డీలు చెల్లించలేదు. తెలంగాణను మీరు సస్యశ్యామలం చేస్తే రైతులు ఎందుకు ఇబ్బందులు పడ్డారు అంటూ సీతక్క ప్రశ్నించారు.
మేము పంట కాలువలు మూసివేసినట్లుగా బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోంది. బీఆర్ఎస్ పార్టీ డీఎన్ఏలోనే కరప్షన్ ఉంది. ఇష్టానుసారంగా ఎస్టిమేషన్స్ పెంచి దోచుకుతున్నారు. మీరు నోటిఫికేషన్లు ఇస్తే నియామకాలను ఎవరు అడ్డుకున్నారు?. మీరు చేయలేని ఉద్యోగాల భర్తీ మేం చేస్తున్నాం. 59 వేల ఉద్యోగాలను భర్తీ చేశాం. మీరు అన్ని చేస్తే ప్రజలు ఎందుకు ఓడిస్తారు. బీఆర్ఎస్ పెద్దలు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. మీరు బంపర్ మెజారిటీతో అధికారంలోకి రాలేదు. మీరు మొదటి సారి అధికారంలోకి వచ్చినప్పుడు 63 సీట్లతో వచ్చారు. మేము 65 సీట్లతో అధికారులకు వచ్చాము. పదేళ్లలో ఎన్ని ఇండ్లు ఇచ్చారు? అంటూ సీతక్క నిలదీశారు. ప్రజలకు ఇళ్లు ఇవ్వలేదు కాబట్టి మిమ్మల్ని ప్రజలు ఇంట్లో కూర్చోబెట్టారు. మేము వచ్చి 15 నెలలు అయింది. అప్పుడే అన్ని కావాలన్నట్టుగా అక్కసు వెళ్లగక్కుతున్నారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారు వారి పేరు పథకాలకు పెడితే ఎందుకంత కడుపు మంట?, మీరు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇవ్వలేదు. ఎన్నో హామీలు తుంగలో తొక్కారు. రాష్ట్రం పరువు తీసింది మీరే తప్పుడు ప్రచారం చేయొద్దు. ఎఫ్ఆర్‌బీఎం నిబంధనలకు విరుద్ధంగా అప్పల కోసమే కార్పొరేషన్లను ఏర్పాటు చేశారు. మీరు ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది అని సీతక్క హితవు పలికారు.

## కొత్త అక్రిడిటేషన్స్ కు పదిరోజుల్లో మార్గదర్శకాల జారికి అవకాశం

తెలంగాణ బ్యూరో, మార్చి 21 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ (గుర్తింపు కార్డు) గడువును మరో మూడునెలల పాటు ప్రభుత్వం పొడిగించే అవకాశం. గతేడాది డిసెంబర్‌లో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ రాబోయే మూడు నెలల కాలానికి గడువు పొడిగించగా ఈ నెలతో పూర్తి కాబోతున్నది. అయితే జర్నలిస్టుల అక్రిడిటేషన్ జారీకి విధివిధానాల రూపకల్పన నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం గత అక్టోబర్‌లో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో ఓ కమిటీని నియమించింది. ఈ కమిటీ ఇటీవలే ఐ అండ్ పీఆర్ మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి నివేదిక ఇవ్వగా సీఎం దృష్టికి తీసుకువెళ్లినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ముఖ్యమంత్రి ఆమోదంతో కొత్త అక్రిడిటేషన్ కోసం మరో పదిరోజుల్లో మార్గదర్శకాలు జారీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఒకవేళ ఆలస్యం అయితే మరో మూడు నెలల పాటు ప్రస్తుత కార్డులు కొనసాగనున్నాయి.




## బొగ్గు ఉత్పత్తిలో బిలియన్ టన్ను మైలురాయిని దాటిన భారత్

న్యూ ఢిల్లీ, మార్చి 21 (తీన్మార్ న్యూస్): భారతదేశం ఒక బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని అధిగమించడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం ప్రశంసలు కురిపించారు. సోషల్ మీడియా పోస్ట్‌లో, ప్రధాని మోదీ దీనిని ఒక అద్భుతమైన విజయంగా అభివర్ణించారు మరియు ఇంధన భద్రత, ఆర్థిక వృద్ధి మరియు స్వావలంబన పట్ల భారతదేశం యొక్క నిబద్ధతను ఇది హైలైట్ చేస్తుందని అన్నారు. ఈ ఘనత ఈ రంగంతో సంబంధం ఉన్న వారందరి అంకితభావం మరియు కృషిని కూడా ప్రతిబింబిస్తుందని ఆయన అన్నారు. అంతకుముందు, కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, అత్యాధునిక సాంకేతికతలు మరియు సమర్థవంతమైన పద్ధతులతో, భారతదేశం ఉత్పత్తిని పెంచడమే కాకుండా స్థిరమైన మరియు బాధ్యతాయుతమైన మైనింగ్‌ను కూడా నిర్ధారిస్తుందని నొక్కి చెప్పారు. ఈ విజయం దేశం యొక్క పెరుగుతున్న విద్యుత్ డిమాండ్లకు ఆజ్యం పోస్తుందని, ఆర్థిక వృద్ధిని నడిపిస్తుందని మరియు పౌరులకు ఉజ్వల భవిష్యత్తును నిర్ధారిస్తుందని ఆయన అన్నారు.

## ప్రయాణికులకు మెట్రో యాజమాన్యం భారీ శుభవార్త

హైదరాబాద్, మార్చి 21 (తీన్మార్ న్యూస్): ప్రయాణికులకు హైదరాబాద్ మెట్రో యాజమాన్యం భారీ శుభవార్త చెప్పింది. నేటి నుంచి ఐపీఎల్- 2025 ప్రారంభం కాబోతున్న వేళ మెట్రోరైలు సమయం పొడిగించింది. నేటి నుంచి ఐపీఎల్ సీజన్ ముగిసే వరకు చివరి మెట్రో రైలు రాత్రి 12.15 గంటలకు బయల్దేరి 1.10 గంటలకు గమ్యస్థానాలకు చేరుకుంటాయని ప్రకటన చేశారు. అది కూడా నాగోల్, ఉప్పల్, స్టేడియం అండ్ ఎన్‌జీఆర్ఐ స్టేషన్‌లలో మాత్రమే ప్రవేశం ఉంటుందని పేర్కొంది.

## సీఎం రేవంత్‌రెడ్డితో ఎమ్మెల్యే హరీష్‌రావు భేటీ

మొదటి పేజీ తరువాయి

ఫిర్యాదు చేసినట్లు సమాచారం. కాగా, అంతకు ముందు సీఎం రేవంత్‌ను మల్లారెడ్డి కుటుంబ సభ్యులు కలిశారు. మెడికల్ కళాశాల సీట్ల పెంపు కోసం సీఎంను కలిసినట్లు మర్రి రాజశేఖరరెడ్డి చెప్పారు. కాగా, సీఎం రేవంత్‌రెడ్డి చెన్నై బయలుదేరారు. తమిళనాడు సీఎం స్టాలిన్ అధ్యక్షతన డీలిమినేషన్‌పై ఈరోజు చెన్నైలో అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఈ అఖిలపక్ష సమావేశానికి రేవంత్ హాజరుకానున్నారు.

## కాంగ్రెస్, బీజేపీపై కేటీఆర్ ఆగ్రహం

మొదటి పేజీ తరువాయి

బీజేపీ ప్రభుత్వం ఉందని ఎద్దేవాచేశారు. కొత్త పరిశ్రమలు పెట్టరు ఉన్న పరిశ్రమలను అమ్మేస్తున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ ట్విట్టర్ వేదికగా
బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టరు
ఆదిలాబాద్‌లో సీసీఐ ఫ్యాక్టరీ వేలానికి పెడ్తరు.
బీజేపీ నుండి ఎనిమిది మంది ఎంపీలు ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఒక్కరూ నోరు తెరిచి దీని గురించి మాట్లాడరు. కాంగ్రెస్ నుండి ఎనిమిది మంది ఎంపీలు, 64 మంది ఎమ్మెల్యేలు ఒక్కరూ ఈ అన్యాయాన్ని ప్రశ్నించరు. కొత్త పరిశ్రమలు కావాలని అడగరు ఉన్న పరిశ్రమలను ఉంచాలని అడగరు. కూల్చే పనిలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం. తూకానికి అమ్మే పనిలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం. మంటికైనా ఇంటోడే కావాలని ఊరికే అనలేదు ఈ కాంగ్రెస్, బీజేపీలకు ఎప్పటికీ ఓట్లు, సీట్లే ముఖ్యంతెలంగాణ ప్రయోజనాలు, తెలంగాణ అభివృద్ధి, తెలంగాణ ఆకాంక్షలు ఈ పార్టీలకు పట్టవు. జాగో తెలంగాణ జాగో! అంటూ కామెంట్స్ చేశారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం

మొదటి పేజీ తరువాయి

చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.58 లక్షల కోట్ల అప్పు చేసినప్పటికీ అభివృద్ధి పనులు శూన్యంగా ఉన్నాయని ఆరోపిస్తూ, ఎమ్మెల్సీలు ప్లకార్డులతో నినాదాలు చేశారు. అప్పులు ఆకాశంలో, అభివృద్ధి పాతాళంలో" అంటూ నినాదాలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు, ప్రభుత్వం చేసిన అప్పులతో ప్రజలకు ఎటువంటి ప్రయోజనం కలగలేదని విమర్శించారు. అప్పు రూ. 1,58,000 కోట్లు - అభివృద్ధి శూన్యం అని రాసిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు ఆరోపించారు. రూ. 1.58 లక్షల కోట్ల అప్పు చేసి ఎంతమంది మహిళలకు రూ. 2,500 ఇచ్చారు? అని ప్రశ్నించారు. అలాగే, "ఎంతమంది వృద్ధులకు రూ. 4,000 పెన్షన్ ఇచ్చారు?" అని నిలదీశారు. అంతేకాకుండా, రూ. 1.58 లక్షల కోట్ల అప్పు చేసి ఎంతమంది ఆడపిల్లలకు స్కూటీలు ఇచ్చారు? అని నినాదాలు చేస్తూ, యువతులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు ఇస్తామన్న కాంగ్రెస్ హామీని గుర్తు చేశారు. ఎంతమందికి తులం బంగారం ఇచ్చారు? అంటూ 'కల్యాణమస్తు' పథకం కింద ఇచ్చిన హామీలపైనా ప్రశ్నలు సంధించారు. అప్పులు ఘనంగా ఉన్నాయి, కానీ అభివృద్ధి శూన్యంగా ఉంది అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం భారీగా అప్పులు చేసినప్పటికీ, ఆ నిధులు ప్రజా సంక్షేమానికి ఉపయోగపడలేదని, అభివృద్ధి కార్యక్రమాలు కనిపించడం లేదని ఆరోపించారు. ఈ నిరసన ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకురావాలని తాము భావిస్తున్నామని ఎమ్మెల్సీలు తెలిపారు. ఈ నిరసనలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఎమ్మెల్సీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వం తన వాగ్దానాలను నెరవేర్చాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## నేడు ప్రారంభంకానున్న ఐపీఎల్- 2025 సీజన్

హైదరాబాద్, మార్చి 21 (తీన్మార్ న్యూస్): ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులంతా వేయి కళ్లతో ఎదురుచూస్తున్న ఐపీఎల్-2025 సీజన్ మరికొన్ని గంటల్లో ప్రారంభం కాబోతోంది. ఈనెల 22వ తేదీ నుంచి ప్రారంభం కాబోతుండగా తొలి మ్యాచ్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరుగబోతోంది. ఇక రెండోరోజు ఆదివారం నాడు డబుల్ ధమాకా ఉండబోతోంది. రెండు మ్యాచులతో అభిమానులను ఐపీఎల్ అలరించబోతోంది. 23వ తేదీన మొదటి మ్యాచ్ సన్ రైజర్స్ హైదరాబాద్ మరియు రాజస్థాన్ రాయల్స్ మధ్య ఉప్పల్ మైదానంలో మ్యాచ్ జరుగనుంది. ఇక రెండో మ్యాచ్ అత్యంత కీలకమైన జట్లైన ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ మధ్య చెన్నైలోని చిదంబరం మైదానం వేదికగా ఉండనుంది. అయితే, 23వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు సన్ రైజర్స్ హైదరాబాద్ మరియు రాజస్థాన్ రాయల్స్ మధ్య హైదరాబాద్‌లోని ఉప్పల్ మైదానం వేదికగా మ్యాచ్ ఉండటంతో హెచ్‌సీఏ అధికారులు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మ్యాచ్ కోసం ఉప్పల్ స్టేడియంలోనే ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. మహిళల భద్రత కోసం మఫ్టీలో షీ టీమ్స్, 450 సీసీ కెమెరాలతో పటిష్ఠ నిఘా, 2,700 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మైదానంలో క్రికెట్ అభిమానులు అత్యుత్సాహం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు.



# సంయుక్తంగా ఋణ మార్పిడి - అవగాహన సదస్సు



హనుమకొండ జిల్లా, మార్చి 21 (తీన్మార్ న్యూస్): వరంగల్, హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థలు మరియు హనుమకొండ జిల్లా వ్యవసాయ శాఖ వారు సంయుక్తంగా ఋణ మార్పిడి - అవగాహన హనుమకొండ న్యాయ సేవాసదనంలో సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో వరంగల్, హనుమకొండ జిల్లాల కార్యదర్శులు ఎం.సాయి కుమార్, క్షమాదేశ్ పాండే మరియు హనుమకొండ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎం.శ్రీనివాస్, బ్యాంకు అధికారులు, వేర్వేరు రైతు సంఘాల అధ్యక్షులు మరియు రైతులు పాల్గొన్నారు. ఈ అవగాహన సదస్సులో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి మాట్లాడుతూ యం.సాయి కుమార్ ప్రైవేట్ వ్యక్తులు, సంస్థల నుంచి తీసుకున్న రుణభారం తగ్గాలంటే బ్యాంకుల నుంచి తక్కువ వడ్డీకి రుణాలు తీసుకుని లబ్ధి పొందాలని సూచించారు. రైతులు తమ ప్రైవేట్ అప్పుల గురించి బ్యాంకులకు సమాచారం ఇవ్వాలని, తద్వారా వారి ఆర్థిక పరిస్థితిని అంచనా వేసి తక్కువ వడ్డీకి వ్యవసాయ రుణాలు ఇస్తారన్నారు. దీంతో పాత ప్రైవేట్ అప్పు లను పూర్తిగా తీర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. బ్యాంకుల నుంచి తీసుకున్న అప్పును తక్కువ వడ్డీతో సులభ వాయిదాల్లో చెల్లించాలని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి క్షమాదేశ్ పాండే మాట్లాడుతూ రైతులకు మేలు చేయడానికే బ్యాంకులు ప్రవేశపెట్టిన డెబ్ట్ స్వాపింగ్ స్కీం ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రైతులు, రైతు సంఘాల నాయకుల సందేహాలకు, వ్యవసాయ శాఖ మరియు బ్యాంక్ అధికారులు తగిన సూచనలు అందించారు.

# కేజీబీవీ హాస్టల్లో విద్యార్థులకు ఫ్యాడ్లు మరియు పెన్నులు పంపిణి



దేవరకద్ర ప్రతినిధి,మార్చి21(తీన్మార్ న్యూస్) : వనపర్తి జిల్లా మదనాపురం మండలం కేంద్రంలో కేజీబీవీ హాస్టల్లో పదవ తరగతి విద్యార్థులకు ఫ్యాడ్లు మరియు పెన్నులు పంపిణి చేసిన బిసి పొలిటికల్ జేఏసీ మండల అధ్యక్షులు బి.మహేందర్ నాయుడు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించాలని కేజీబీవీ హాస్టల్ కు రాష్ట్ర స్థాయిలో మంచి పేరు హాస్టల్ కు మరియు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎ.బాలరాజ్ ,షేక్ అశోక్,చంద్రశేఖర్,రాజ వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్



హనుమకొండ జిల్లా, మార్చి 21 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా అయినవోలు మండలం పున్నేలు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య శుక్రవారం సందర్శించారు. పరీక్ష కేంద్రంలో పరీక్ష జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. వార్షిక పరీక్షలకు ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారు అనే వివరాలను, పరీక్షా కేంద్రంలోని ఏర్పాట్లను గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరీక్షల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించిన రికార్డులను, ప్రశ్న పత్రాలు, పరీక్షల అనంతరం జవాబు పత్రాల తరలింపునకు సంబంధించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, తహసీల్దార్ విక్రమ్ కుమార్, ఇతర అధికారులు ఉన్నారు.

**చలివేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్**

పున్నేలు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వేసవికాలం దృష్ట్యా పాఠశాల ఎదురుగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చలివేంద్రం నిర్వహణ బాగుండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి సునీల్ కుమార్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అశోక్, స్థానికులు పాల్గొన్నారు.



# శాస్త్ర సాంకేతిక అంశాలలో విద్యార్థులను తీర్చిదిద్దాలి





## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ జిల్లా, మార్చి 21 (తీన్మార్ న్యూస్): ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక అంశాలలో రాణించే విధంగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం కక్కిరాలపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో స్ట్రెంథనింగ్ ఎఫ్ఎల్ఎన్ త్రు ఏఐ టూల్స్ వినియోగంతో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఫౌండేషన్ లిటరసీ, న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) సంబంధించిన అంశాలపై విద్యార్థులు కంప్యూటర్ ను ఆపరేట్ చేస్తుండగా కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించి వాటి వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్, గణిత అంశాలకు సంబంధించిన విషయ పరిజ్ఞానం పెంపొందించేలా ఉపాధ్యాయులు తెలియజేయాలన్నారు. పాఠశాలలో అదనపు అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేసి అందజేయాలన్నారు. అదేవిధంగా ఉన్నత పాఠశాలకు సంబంధించిన వివిధ తరగతి గదులు, కిచెన్ షెడ్ ను కలెక్టర్ పరిశీలించారు. ఇటీవల కొనుగోలు చేసిన క్రీడా సామాగ్రిని పరిశీలించి వాటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు వచ్చిన పలువురు స్థానికులు సాగు, తాగునీరు తో పాటు వీధిదీపాలు, దివ్యాంగుల పింఛన్, తదితర సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. అక్కడే ఉన్న ఎంపీడీవో వెంకటేశ్వర్లు ను స్థానిక సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

**అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్**

కక్కిరాలపల్లి లోని గ్రామపంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సందర్శించారు. అంగన్వాడీ కేంద్రానికి సంబంధించిన వివరాలను స్థానిక అంగన్వాడీ టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. అద్దె భవనంలో నిర్వహిస్తున్న ఈ అంగన్వాడీ కేంద్రాన్ని ప్రభుత్వ పాఠశాలలోనికి, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనంలోకి మార్చాల అన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, స్థానిక తహసీల్దార్ విక్రమ్ కుమార్, ఆర్ఐ మల్లయ్య, ఇతర అధికారులతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన సేవలను అందించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

## ఐనవోలు పీహెచ్ సీని తనిఖీ చేసిన కలెక్టర్





హనుమకొండ జిల్లా, మార్చి 21 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల నిమిత్తం వచ్చే రోగులకు మెరుగైన సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని ఇన్ పేషంట్ వార్డును సందర్శించి అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో కలెక్టర్ మాట్లాడారు. మెడికల్ ఆఫీసర్ కార్యాలయాన్ని సందర్శించి ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు సిబ్బంది హాజరు పట్టికను, స్టాక్ రిజిస్టర్, మెయింటెనెన్స్ రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న కొందరు సమావేశానికి హనుమకొండకు వెళ్ళగా కలెక్టర్ ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎన్ని ఆరోగ్య ఉప కేంద్రాలు ఉన్నాయని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్ రావును అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన ఓఆర్ఎస్ ప్యాకెట్ల డబ్బాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఓఆర్ఎస్ ప్యాకెట్లను సబ్ సెంటర్ల ద్వారా పంపిణీ చేయాలన్నారు. ఆరోగ్య సేవల కోసం ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉండి సేవలను అందించాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ విక్రమ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వడ దెబ్బ తగలకుండా తగు చర్యలు

## మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా, మార్చి 21 (తీన్మార్ న్యూస్): వడ దెబ్బ తగలకుండా చేపట్టాలిసిన కార్యాచరణ మీద అన్ని మండలాలో వివిధ శాఖల కు చెందిన అధికారులతో టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో శుక్రవారం లింగాల ఘనపూరం ఎంపీడీఓ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశం లో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశుభ్రత నియమాలు పాటిస్తూ జన సంద్రం ఉండే చోట చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. మండలంకి సరిపడా ఓఆర్ఎస్ ప్యాకెట్స్, మందులను అందుబాటులో పెట్టుకోవాలన్నారు మార్చ్, ఏప్రిల్, మే మూడు నెలలు అతి జాగ్రత్త గా ఉండాలన్నారు. మండల స్థాయిలో తహసీల్దార్, ఎస్సై,ఎంపీడీఓ, మెడికల్ అధికారి తో కలిపి టాస్క్ ఫోర్స్ కమిటీ ని నియమించామని వడ దెబ్బకు గురి అవుతే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. వడ దెబ్బకు ఏ ఒక్కరు గురి కాకుండా ఏ ఏ సమయం లో బయటికి రావాలో ఎప్పటికప్పుడు ప్రజలకి అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఈ జి ఎస్ పనుల గురించి మండలానికి ఉన్న టార్గెట్ ప్రకారం గా ఉపాధి హామీ పనులను పూర్తి చేయాలన్నారు. క్లస్టర్ లెవల్ మీటింగ్ లను ఎప్పటికప్పుడు పెట్టుకోవలన్నారు. సాగు నీరు సమస్యలు దృష్టికి రాగానే వెంటనే వ్యవసాయ, ఇరిగేషన్ అధికారులు క్షేత్ర స్థాయి సందర్శన చేసి సమస్యను పరిష్కరించి వాస్తవలను రైతులకు తెలియజేయాలన్నారు. మండలం లో ఉన్న ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుదారులకు అవగాహన కల్పించి రాయితీ ని వినియోగించు కునేలా ప్రోత్సహించాలన్నారు. ఎవరైతే రుసుము చెల్లించారో అట్టి వాటికి క్షేత్ర స్థాయి పరిశీలనను పూర్తి చేసి ప్రొసీడింగ్ ఇవ్వాలన్నారు. టాక్స్ కలెక్షన్ ఎంత అయ్యింది అని పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం రెడ్ నోటిస్ ను ఎంత మందికి ఇచ్చారు అని పంచాయతీ రాజ్ సెక్రటరీ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. టాక్స్ తో పాటు నీటి పన్ను ను కూడా వంద శాతం వసూలు చేయాలన్నారు. ఈ సమావేశం లో మండల తహసీల్దార్ రవీందర్, స్పెషల్ అధికారి హతీరాం,ఎంపీడీఓ జలెంధర్ రెడ్డి,మెడికల్ అధికారి రవి తేజ తదితరులు పాల్గొన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించి ప్రజావాణి దరఖాస్తు లను త్వరగా పరిష్కరించాలని, అలాగే ధరణి లో పెండింగ్ లేకుండా క్లియర్ చేయాలనీ తహసీల్దార్ రవీందర్ కి తెలిపారు



# నిర్దేశిత లక్ష్యాలను బ్యాంకర్లు సాధించాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




జనగామ జిల్లా, మార్చి 21 (తీన్మార్ న్యూస్): ప్రాధాన్యత కలిగిన రంగాలకు అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేసి జిల్లా అభివృద్ధికి బ్యాంకులు తోడ్పాటునందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో బ్యాంకర్ లతో (డీసీసీ/డీఎల్ఆర్సీ) జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని రూరల్, సెమీ - అర్బన్, అర్బన్ లలో మొత్తం వివిధ బ్యాంకుల వారీగా 63 బ్రాంచులు ఉండగా, వాటిల్లోని వివిధ రుణాల వారీగా క్షుణ్ణంగా కలెక్టర్ సమీక్షించారు. ఈ క్రమంలో వార్షిక ప్రణాళికకు సంబంధించి ఉన్న 2024-25 సంవత్సరానికి లక్ష్యం రూ. 4569.48 కోట్లు కాగా, మూడవ త్రైమాసికానికి రూ.3040.59 కోట్లతో 66.54 శాతం లక్ష్యాలను సాధించామని, వ్యవసాయ రుణాలకు గాను 70.89శాతం, దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలకు 71.35శాతం, ప్రాధాన్యత రంగాలకు 59.31 శాతం మంజూరు చేశామని, ఈ సంవత్సరం లక్ష్యం రూ. 4045.72 కోట్లకు గాను 2399.62కోట్లు ప్రాధాన్యత రంగాలకు మంజూరు చేయగా, ఆ ప్రాధాన్యత రంగాల లక్ష్యం రూ. 523.76 కోట్లు కాగా, రూ.640.97 కోట్లు 122.38 శాతం మంజూరు చేశామని ఎల్డీఎం కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ రుణాలపై విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆయా రంగాలకు రుణాల పంపిణీలో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలన్నారు. మైక్రో, స్మాల్ మరియు మీడియం ఎంటర్ప్రైజెస్ వ్యాపార విస్తరణ లేదా కొత్త ఎంటర్ప్రైజెస్ ఏర్పాటు కోసం రుణాలను అందించేందుకు మేళా లను ఏర్పాటు చేయాలన్నారు. వీధి వ్యాపారులకు విరివిగా ముద్ర రుణాలతో పాటు స్టాండ్ అప్ ఇండియా కింద రుణాలు అందించాలన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రతీ బ్యాంకు వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. నాబార్డు వారి 2025- 26 సంవత్సరంకి సంబందించిన పోటీన్షియల్ లింకేడ్ క్రెడిట్ ప్లాన్ పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమన్వయ సమావేశంలో ఆర్బీఐ ఏజీఎం శ్రావ్య, నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, ఎల్డీఎం శ్రీధర్, డీఏఓ రామారావు నాయక్, వివిధ శాఖల అధికారులు, వివిధ బ్యాంకుల కంట్రోలర్స్, మేనేజర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ వసతి గృహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మార్చి 21 (తీన్మార్ న్యూస్): కొత్తగూడెంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల వసతి గృహాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వసతి గృహంలో విద్యార్థినిలకు అందిస్తున్న సదుపాయాల, వసతి గృహంలో ఉంటున్న వారి సంఖ్య గురించి హాస్టల్ వార్డెన్ మరియు అధికారులను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలోని అన్ని గదులను, మరుగుదొడ్లను, కిచెన్, త్రాగునీటి సౌకర్యం తదితర అన్ని సదుపాయాల్ని కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొత్తం 140 మంది విద్యార్థులు కు కలిపి ఒకటే పెద్ద హాలు లో ఉండటం గమనించిన ఆయన గదులుగా పార్టీషన్ చేయాలని అధికారులను ఆదేశించారు. వసతి గృహంలోని హాల్లో ఎండ వేడి అధికంగా ఉండటం గమనించిన కలెక్టర్ థర్మకోల్ తో సీలింగ్ ఏర్పాటు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అన్ని గదులలో కూలర్లు రేపటిలోగా ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులు త్రాగునీటి కొరకు ఫ్రిజ్ ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వసతి గృహం చుట్టూ ప్రహరీ గోడను పరిశీలించిన కలెక్టర్ ఎత్తు తక్కువగా ఉండటానికి గమనించి, విద్యార్థినిల కు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రహరీ గోడ పైన అదనంగా షీట్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వసతి గృహం లో విద్యార్థులు భద్రతకు గాను సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థినిలు ప్రశాంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించడానికి కావాల్సిన మౌలిక సదుపాయాలు అన్ని కల్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థినులకు నాణ్యమైన భోజనం,శుద్ధ జలం అందించాలని వార్డెన్ కు సూచించారు. వసతి గృహ నిర్వహణపై సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. విద్యార్థులకు ఎటువంటిఅసౌకర్యం కలగకుండా చూడాలని సిబ్బందిని ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట వసతి గృహం వార్డెన్, సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మీడియా పాలసీని ప్రకటించాలి:పురుషోత్తం నారగౌని

### తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ జిల్లా కమిటీ ఎన్నిక

### పత్రికల ఎంపానెల్మెంట్ వెంటనే చేపట్టాలి

### తెలంగాణ ప్రెస్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



మంచిర్యాల, మార్చి 21 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వం ఎప్పటికప్పుడు తాత్కాలికమైన నిర్ణయాలు తీసుకోకుండా జర్నలిస్టుల సంబంధిత అవసరాలను పరిగణలోకి తీసుకొని ఒక సమగ్రమైన మీడియా పాలసీని రూపొందించి దేశానికే ఆదర్శంగా నిలవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని అన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ మంచిర్యాల జిల్లా కమిటీ ఎన్నిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ అధ్యకతన శుక్రవారం రోజున జిల్లా కేంద్రంలో జరిగినది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. రాష్టరావిర్భావం కోసం అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రావడంలో కీలక పాత్ర పోషించిన పత్రికలు మరియు ఛానల్ సమస్యల పై ప్రభుత్వం వెంటనే స్పందించి గత ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఎంపానెల్మెంట్ వెంటనే చేపట్టి రుణభారంతో బ్రతుకులీడుస్తున్న పాత్రికేయులను ఆదుకోవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని అన్నారు. ఈ సందర్భంగా టి. ఎస్. జె. యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న యూనియన్లు జర్నలిస్టుల సంక్షేమం కోసం కాకుండా తమ వ్యక్తిగత ప్రయోజనాలకే పరిమితమయ్యాని అలా కాకుండా తాము ఒక ప్రత్యామ్నాయ జర్నలిస్టు ఉద్యమ నిర్మాణానికి శ్రీకారం చూట్టామని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అవునూరి సంపత్, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కె .సురేష్ పాల్గొన్నారు. మంచిర్యాల జిల్లా కమిటీ : జిల్లా అధ్యక్షుడిగా యు.రాజు పటేల్, ప్రధాన కార్యదర్శిగా కె.అరుణ్ కుమార్, కోశాధికారిగా ఎం.మనోజ్, ఉపాధ్యక్షులుగా బి.రాజశేఖర్, ఆర్.అరుణ్ కుమార్, కే. సారయ్య, బి. శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా టి. శ్రీనివాస్ ఎం వినోద్ ఏ సత్యనారాయణ ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా రాము, సూర్యనారాయణ, వెంకటేష్, లక్ష్మణ్, ఈసీ మెంబర్లుగా బి. వెంకటేష్, బి. రవీందర్, రాజేశ్వరరావు, షంషీద్, సతీష్ లు ఎన్నికయ్యారు.

## 10వ తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మార్చి 21 (తీన్మార్ న్యూస్): శుక్రవారం జిల్లా కేంద్రంలోని సింగరేణి, గిరిజన ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్న 10వ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ, విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్ అనుమతి లేని కారణంగా సెల్ ఫోన్ ను వాహనంలో ఉంచి వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు తొలి రోజంతటి ఉత్సాహంతో మిగిలిన అన్ని పరీక్షలను కూడా సమర్థవంతంగా వ్రాయాలని ఆకాంక్షించారు. అలాగే పరీక్షలు నిర్వహణ నిబంధనలను పకడ్బందీగా పాటించాలని అధికారులను ఆదేశించారు. మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు. మిగిలిన పరీక్షలు విద్యార్థులు ఏ విధమైన ఒత్తిడికి గురికాకుండా ప్రశాంత వాతావరణంలో వ్రాసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో భద్రత, పర్యవేక్షణ, విద్యార్థులకు తాగునీరు, లైటింగ్, ఫర్నిచర్, టాయిలెట్ సదుపాయాల ఏర్పాట్లు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి తహశీల్దార్ శ్రీనివాసులు, పరీక్షా కేంద్రాల సిఎస్ లు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజులకు అడుగడుగునా అన్యాయమే

### ముదిరాజులను బిసి ఏలో చేర్చడం ఏమైంది రేవంత్ రెడ్డి?



సిద్ధిపేట, మార్చి 21 (తీన్మార్ న్యూస్): మత్స్య శాఖకు సరిపడా బడ్జెట్ కేటాయించకపోవడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజులను విస్మరించడమేనని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. మత్స్యకారులకు సరైన బడ్జెట్ కేటాయించకపోవడంతో శుక్రవారం నాడు పాత బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్లో ముదిరాజులు ప్రభుత్వంపై నిరసన తెలిపారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రేవంత్ రెడ్డి ముదిరాజులను చిన్నచూపు చూస్తున్నాడని బీసీ డీ నుండి బీసీ ఏ లోకి మారుస్తామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు గడిచిన నేటికి హామీ నెరవేర్చలేదని అది పోగా నేటి బడ్జెట్లో సరైన బడ్జెట్ కేటాయించకపోవడం మత్స్యకారుల పైన రేవంత్ రెడ్డికి ఏ పార్టీ చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని గత ప్రభుత్వం మత్స్యకారులకు ఉచిత చేప పిల్లల్ని ఇస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ యొక్క పథకాన్ని తీసేసి ముదిరాజులకు అన్యాయం చేసిందని ముదిరాజులు కేవలం ఓట్లు వేయడానికే పనికి వస్తారా రేవంత్ రెడ్డి ఇప్పటికైనా హామీ నెరవేర్చకుంటే మీకు నీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో ముదిరాజులు కనపడలేదా అని ఆగస్టు 15 లోపు ముదిరాజులకు మంత్రి పదవి ఇస్తానన్న హామీ ఏమైంది అని రేవంత్ రెడ్డి నీ మాటలు అన్నీ గాలి మాటలేనా అని ఆయన అన్నారు ఇట్టి కార్యక్రమంలో మేడికాయల వెంకటేశం, తోట్ల పరిసరాములు, పడిగే ప్రశాంత్ ఇట్టబోయిన శ్రీనివాస్, పెండెల బాలయ్య, టైగర్ సత్తి, శిలాపురం రాజు, సోషల్ మీడియా కన్వీనర్ సుతారి రాజు, యాట రాజేష్, సిద్ధరబోయిన శ్రీనివాస్, నాగరాజు, కొంతం శ్రావణ్, పడిగె లింగం, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల సరళని పరిశీలించిన జిల్లా కలెక్టర్



మహబూబాబాద్ జిల్లా, మార్చి 21 (తీన్మార్ న్యూస్): నేటి నుండి ప్రారంభమైన పదవ తరగతి పరీక్షల సరళిని మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలో పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్యం పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టిందన్నారు. జిల్లాలో (8183 )కి గాను పరీక్షలకు హాజరైన వారి సంఖ్య (8176) కాగా (7) గైహాజరయ్యారు, 99.91, శాతం నమోదు అయ్యింది, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్ రెడ్డి, కేసముద్రం, కురవి, మహబూబాబాద్ మండలాలలో పరీక్షలను పరిశీలించారు.

## నేషనల్ సికిల్ సెల్ అ నీమియా ఎలిమినేషన్ మిషన్" పై అవగాహన

### డాక్టర్ జి మురళీధర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి





మహబూబాబాద్ జిల్లా, మార్చి 21 (తీన్మార్ న్యూస్): జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ తెలంగాణ ఆదేశానుసారం శుక్రవారం మహబూబాబాద్ పట్టణంలోని లయన్స్ క్లబ్ లో జిల్లా లెవెల్ టి ఓ టి శిక్షణ "జాతీయ సికిల్ సెల్ అనీమియాపై అవగాహన మరియు ఒకరోజు శిక్షణా కార్యక్రమం జిల్లాలోని వైద్యాధికారులందరికీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ మాట్లాడుతూ, సికిల్ సెల్ వ్యాధి లేదా సికిల్ సెల్ అనీమియా అనేది ఒక వంశానుగత రక్త రుగ్మత, సాధారణంగా మనిషి రక్తంలోని ఎర్ర రక్త కణాలు గుండ్రని ఆకారంలో ఉంటాయని, ఈ కణాలు రక్తనాళాల ద్వారా శరీరమంతా ప్రయాణిస్తూ వివిధ అవయవాలకు ప్రాణవాయువును (ఆక్సిజన్ )ను సరఫరా చేస్తుంటాయని, కొంతమందిలో జన్యు సంబంధ మార్పుల వల్ల ఎర్ర రక్త కణాలు కొడవలి (సికిల్ )ఆకారంలోకి మార్పు చెందుతాయని, ఈ సికిల్ సెల్ ఉన్న వారి రక్త కణంలోని ఒక జన్యువు సికిల్ సెల్ గాను ఒకటి మామూలుగాను ఉన్నట్లయితే అటువంటి వారిని సికిల్ సెల్ క్యారియర్లు వీళ్ళకి మామూలుగా ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉండవని అయితే వివాహం చేసుకున్న దంపతుల ఇద్దరికీ ఇటువంటి లక్షణాలు ఉన్నట్లయితే వారికి పుట్టే పిల్లలు రక్త కణంలోని రెండు జన్యులు వంపు తిరిగి ఉంటాయి, అటువంటి పిల్లలకు పుట్టుకతోనే సమస్యలు మొదలవుతాయని సాధారణ రక్తకణాల జీవితకాలం 120 రోజులు అయితే సికిల్ సెల్ రక్త కణాల జీవితకాలం 20 నుంచి 25 రోజులు మాత్రమే ఉంటాయని జీవిత కాలం 20 నుంచి 25 రోజులు మాత్రమే ఉంటాయని సికిల్ రక్త కణాలు నశించి పోయేంత వేగంగా కొత్త ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి కాకపోవడంతో ఈ వ్యాధి ఉన్నవారు రక్తహీనతకు గురి అవుతారని పేర్కొన్నారు. ఈ వ్యాధి ఉన్నవారు తగిన చికిత్స తీసుకోకపోతే తీవ్రమైన సమస్యలతో బాధపడుతారని పేర్కొంటూ, సికిల్ సెల్ వ్యాధి లక్షణాలు సాధారణంగా ఆరు నెలల వయసులో ప్రారంభమవుతాయని అవి ఒక వ్యక్తి నుండి మరొక వ్యక్తికి భిన్నంగా ఉంటాయని మరియు అవి కాలక్రమంగా మారవచ్చు అని పేర్కొంటూ, ముఖ్యంగా రక్తహీనత దీర్ఘకాల కామెర్లు (జాండీస్ ) ఉండడం, కీళ్ల దగ్గర,ఛాతి దగ్గర మరియు నడుము వద్ద తీవ్రమైన నొప్పులు ఉండుట చేతులు మరియు కాళ్ళ వాపు, ఇన్ఫెక్షన్లు తరచుగా వస్తూ ఉంటాయని యుక్త వయస్సు లేదా పెరుగుదలలో జాప్యం ఉంటుందని,దృష్టి సమస్యలు కూడా రావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ లక్ష్మీనారాయణ, ప్రోగ్రామ్ ఆఫీసర్ సికిల్ సెల్ డాక్టర్ శ్రవణ్ కుమార్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ విజయకుమార్ మరియు డాక్టర్ గణేష్ పీడియాట్రిషన్ నిమ్స్, డాక్టర్ రమేష్ టెక్నికల్ ఆఫీసర్ ఎన్ హెచ్ ఎం, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, కె.వి.రాజు, పురుషోత్తం శారద హెల్త్ ఎడ్యుకే టిర్స్, సబ్ యూనిట్ ఆఫీసర్స్ రామకృష్ణ, వడ్డెబోయిన శ్రీనివాస్, డీఈవో ఉమాకర్, అరుణ్ వైద్యాధికారులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా అడ్మిషన్లు నిర్వహిన

### ప్రైవేటు స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి

### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి. తిరుపతి డిమాండ్




హనుమకొండ, మార్చి 21 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ అనుమతి లేకుండానే ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న ప్రైవేటు స్కూల్ పై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి. తిరుపతి డిమాండ్ చేశారు. హనుమకొండ, రాంనగర్ ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు రాకముందే, హోర్డింగ్స్, కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహిస్తూ ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న మెరీడియన్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని, ఆ స్కూల్ విద్యాశాఖ అధికారుల నోటీసులోనే లేదని, కనీసం అనుమతికి దరఖాస్తు చేసుకోలేదని మండల,జిల్లా విద్యాధికారులకు ప్రజా సంఘాల నాయకులు ఫోన్ చేసినప్పుడు తెలియపరుస్తున్నారని, అయినప్పటికీ ముందస్తు అడ్మిషన్లు చేయడం భవనాన్ని ఏర్పాటు చేసుకొని అందులో కనీసం నిబంధనలు లేనటువంటి దాంట్లో స్కూలు బోర్డు పెట్టి ప్రచారం నిర్వహిస్తుంటే విద్యాశాఖ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని, విద్యార్థుల తల్లిదండ్రులకు తప్పుడు మాటలు చెప్పి మోసం చేస్తున్నారని, అక్షరాలు నేర్పేందుకే లక్షల రూపాయల ఫీజు చెప్తున్నారని, అంతర్జాతీయ స్థాయి విద్యా ప్రమాణాలను అందిస్తామని మోసం చేస్తున్నారని, అనుమతి లేని పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించి, లక్షలాది రూపాయల ఫీజులు కట్టి మోసపోవద్దని, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి విజ్ఞప్తి చేశారు. హనుమకొండ నగరంలో, ఆరేపల్లిలో పాఠశాల భవనం నిర్మాణం కాకముందే అనుమతులు ఇచ్చారని, యదేచ్ఛగా అనుమతి లేకుండానే ముందస్తుగా అడ్మిషన్లు నిర్వహిస్తూ, హనుమకొండ రాంనగర్ లో పాఠశాల భవనాన్ని ఏర్పాటు చేసిన దాన్ని వెంటనే విద్యా శాఖ అధికారులు సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.

## తొలి రోజు పది పరీక్షలు ప్రశాంతం

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మార్చి 21 (తీన్మార్ న్యూస్): పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం పదవ తరగతి పరీక్షల ప్రారంభంలో భాగంగా తొలిరోజు కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని లిటిల్ బర్డ్స్ పాఠశాల మరియు పాల్వంచలోని కేటీపీఎస్ కాలనీలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహిస్తున్న పదో తరగతి పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు ఏర్పాటుచేసిన వసతులను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష రాసే తరగతులను, సీసీ కెమెరాలు అమరిక, పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం, త్రాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు మరియు విద్యార్థులు కూర్చుని పరీక్ష రాసేందుకు వీలుగా ఏర్పాటు చేసిన బెంచీలను గమనించి, అధికారులకు పలు సూచనలు చేశారు. పరిక్షా కేంద్రాల చుట్టూ ప్రహరీ గోడలు సౌకర్యాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలను శుభ్రంగా ఉంచుకోవాలని చిత్తు కాగితాలు లేకుండా, విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా నిబంధన ప్రకారం వసతులు కల్పించాలని ఆదేశించారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడి లకు లోను కాకుండా పరీక్షలు మంచిగా రాయాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా వ్యాప్తంగా మొదటిరోజు ఉదయం 9:30 గంటల నుండి ప్రారంభమైన పరీక్షలు మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరిగాయని, జిల్లావ్యాప్తంగా 12,269 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, 99 శాతం హాజరు నమోదు అయిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాలకు విద్యార్థులందరూ సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారని, తొలి రోజు విద్యార్థులందరూ ప్రశాంతంగా పరీక్షలు రాశారని తెలిపారు. తల్లిదండ్రులు విద్యార్థులు ఒత్తిడికి గురు కాకుండా వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట పరీక్ష కేంద్ర సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్




వరంగల్ జిల్లా, మార్చి 21 (తీన్మార్ న్యూస్): పదవ తరగతి పరీక్షల కేంద్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం వరంగల్ నగరంలోని ప్లాటినం జూబ్లీ పాఠశాల, గీసుగొండ మండలంలోని గీసుగొండ జెడ్పి హెచ్ ఎస్, ధర్మారం జిల్లా పరిషత్తు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కల్పించిన మౌళిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య శిబిరాన్ని పరిశీలించి, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఎలాంటి మాల్ ప్రాక్టీసుకు అవకాశం ఇవ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, వాచీలు, కాలిక్యులేటర్లు అనుమతించొద్దని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులతో పాటు, సిబ్బందిని నిశిత పరిశీలన తదుపరి తర్వాతనే అనుమతించాలని ఆయన తెలిపారు. పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణాలో పోలీస్ ఎస్కార్ట్ తో చేయాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు. మొదటి రోజు నిర్వహించిన పదవతరగతి పరీక్షకు 9238 మంది విద్యార్థులకు గాను 9223 మంది. 99.8 శాతంతో హాజరు, 15 మంది గైరుహాజరు అయినారని జిల్లా విద్య శాఖ అధికారి పేర్కొన్నారు. కలెక్టర్ వెంట జిల్లా పరీక్షల సహాయ కమిషనర్ అరుణ, చీఫ్ సూపరింటెండెంట్లు తదితరులు ఉన్నారు.





దక్షిణాధిపత్య

# రాజకీయం!

దక్షిణ రాష్ట్రాల్లో పాగా వేయలన్నది బిజెపి ఆశ.. దాన్ని అడ్డుకోవాలన్నది డీఎంకె తదిర ప్రాంతీయ పార్టీల వ్యూహం. అందుకే తొలుత హిందీ వ్యతిరేకతతో మొదలైన యుద్ధం ఇప్పుడు డీలిమిటేషన్ వ్యవహారం తెరపైరకి తెచ్చారు. నిజానికి డీలిమిటేషన్ వల్ల ప్రజలకు ఒరిగేదేమీ లేదు. అయితే రాజకీయం కనుక రచ్చ చేయాలన్నదే రాకీయ పార్టీల లక్ష్యం. మొన్న పార్లమెంట్ ఎన్నిల్లో బిజెపి కోరుకున్న 400 మార్కును దాటలేక పోయారు. దీంతో కొత్త వ్యూహాలను అమలు చేసేందుకు సిద్దం అవుతారని అందరికీ తెలుసు. బిజెపిని అధికారం నుంచి తొలగించకుండా పక్కాగా ప్లాన్ చేయడమెలా అన్నది మోడీ ద్వయానికి బాగా తెలుసు. అందుకే వారు దక్షిణాది వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. ఉత్తరాదిలో రాముడు రక్షిస్తాడన్న ధీమా వచ్చేసింది. రామనామం ఉత్తరాదిలో ఊపేస్తోంది. అనన్య సాధ్యమైన అయోధ్య సాకారం అయ్యింది. దీంతో ఉత్తరాదిలో బిజెపికి తిరుగులేదన్న విధంగా పరిస్థితులు ఉన్నాయి. కానీ దక్షిణాది పరిస్థితి వేరు. కర్నాటక కూడా చేజారిపోయింది. తెలంగాణలో వచ్చిన అవకాశాన్ని చేజేతులా జారవిడుచుకున్నారు. తెలంగాణలో 17 సీట్ల కోసం పోటీపడి 8సీట్లు సాధించారు. ఇదే తరహాలో మిగతా రాష్ట్రాల్లోనూ గెలవాల్సి ఉంది. ఒడిషాలో అధికారం చేపట్టారు. అందుకే తమిళనాడు, కర్నాటక, కేరళ, తెలంగాణల్లో పట్టు సాధించేంవదుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. దక్షిణాదిని గుప్పిట పెట్టుకోవాలని పట్టుదలగా ఉన్నారని కనిపిస్తోంది. తాజాగా కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ దారికొచ్చారు. మోడీని, ఆయన విదేశాంగ విధానాన్ని సమర్థిస్తున్నారు. ఇలా కొందరు నేతలతో బిజెపిని పొగిడించుకోవడం కూడా ఓ ఎత్తుగడే. తమిళనాట అన్నాడిఎంకె దూరమైనా చిన్నాచితక పార్టీలతో జతకట్టారు. గవర్నర్‌గా ఉన్న తమిళసై మళ్లీ రాజకీయ అరంగేట్రం చేసినా ఫలితం దక్కలేదు. అయితే అన్నామలై అక్కడ గట్టిగానే పోరాడుతున్నారు. బిజెపిని ముందునుంచి ప్రజలు ఉత్తరాది పార్టీగానే గుర్తిస్తూ వచ్చారు. అయితే దానిని తిరగరాస్తూ కర్నాటకలో కాలుమోపారు. కానీ స్థానిక నాయకత్వం నిర్లక్ష్యం, అవినీతి కారణంగా గత అసెంబ్లీ మూల్యం చెల్లించుకోక తప్పలేదు. బిజెపి జాతీయవాదానికి దేశవ్యాప్త ఆమోదం కోసం యత్నిస్తోంది. భారతదేశంలో బిజెపి అంతటా విస్తరించిందని చెప్పుకోవడం కూడా అవసరం. అందుకే విజయం కోసం భారతీయ జనతాపార్టీ తీవ్రంగా యత్నిస్తోంది. గత పదేళ్ల బిజెపి పాలనా కాలం తీసుకుంటే అన్ని రాష్ట్రాల్లో విస్తరించేందుకు చేయని ప్రయత్నం లేదు. కేవలం నినాదాలకే పరిమితం కాకుండా అభివృద్ధి, సెంటిమెంట్ ఎజెండాలను కలుపుకుని ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈశాన్యంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధికి పెద్దపీట వేసింది. బెంగాల్ లోను, దక్షిణ రాష్ట్రాల్లో గెలుపు కోసం బూత్‌లెవల్ కార్యాచరణను అమలు చేస్తోంది. క్షేత్రస్థాయి నుంచి పనిచేసుకుంటూ పథకం ప్రకారం బలాన్ని పెంచుకోగలిగిన శక్తిని బీజేపీ ప్రదర్శిస్తోంది. కార్యశీలురైన నాయకులు, కార్యకర్తలు దండిగా ఉన్నారు. ఫలితాలు ఎట్లా ఉన్నా, వారు అలుపెరగకుండా ప్రయత్నాలన్ని చేస్తూనే ఉన్నారు. కర్ణాటక అపజయం బీజేపీకి కొత్తేమీ కాదు. పొత్తులతోనో, ఫిరాయింపులతోనో బీజేపీ కర్ణాటకలో ఒకటి రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు ఒక మైనర్ భాగస్వామిగా అయినా ప్రభుత్వంలో ఉన్నది. తెలంగాణలో తగినంత ఉనికితో ఎప్పటి నుంచో సత్తా చాటుతోంది. గత పార్లమెంటు ఎన్నికలలో 8 స్థానాలతో, సుమారు 20 శాతం ఓట్లతో తన ఉనికిని విస్తరించుకోగలిగింది. కేరళలో 2016లో ఒక ఎమ్మెల్యేను గెలిపించుకున్న బీజేపీ, 2021లో 11 శాతానికి పైగా ఓట్లను సంపాదించింది. అక్కడక్కడా ఉనికిలో ఉన్నప్పటికీ దక్షిణాది ఇంకా పట్టుబడలేదన్న లోటు మాత్రం బీజేపీకి ఉన్నది. దక్షిణాదిలో విస్తరించాలన్న ఆకాంక్ష బీజేపీకి, మోదీకి అంతిమలక్ష్యంగా మారింది. అందుకే దక్షిణాదిపై ఎక్కువగా దృష్టి సారించారు. తమిళనాట చెలరేగుతున్న నిరసలు, ఉద్యమాలను తమకు అనుకూలంగా మలచుకుంటున్నారు. హిందీ వ్యతిరేకతను ప్రజలే ఛీత్కరించుకునేలా చేస్తున్నారు. డీలిమిటేషన్ కారణంగా ఉత్తరాదిలో మరిన్ని సీట్లు పెరిగే అవకాశమున్నట్లు డిఎంకు తదితర పార్టీలు ఆందోళన చెందుతున్నాయి. తమిళనాడు, కేరళల్లో ప్రస్తుతానికి పరిస్థితి ఆశాజనకంగా ఉంది. మోడీ వ్యక్తిగత ఛరిష్మా కూడా పనిచేస్తోంది. ఆ రెండు రాష్ట్రాల్లో గతం కంటే ఓట్లు, సీట్లు పెంచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. కర్ణాటకలో ఇప్పటికే కాంగ్రెస్ పాలన మీద విముఖత కలిగిందన్న ప్రచారం మొదలయ్యింది. గతంలో ఉన్న బలాన్ని నిలుపు కోవడం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు, జనసేన, బీజేపీ కూటమి ఏర్పాటు కావడంతో అక్కడ విజయం సాధించడం ద్వారా కొంత పట్టు నిలుపుకుంది. పవన్ కళ్యాణ్ పేరుకు జనసేనానిగా ఉన్నా, ఆయన ఆశలు,ఆశయాలు బిజెపితో పెనవేసుకుంటున్నాయి. ఆయన వీరికి తురుపుముక్కగా ఉంటారనడం లో సందేహం లేదు. ఈ కలయిక దీర్ఘకాలికంగా బీజేపీ విస్తరణ ప్రయత్నాలకు తోడ్పడగలదు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ప్రభావం గణనీయంగానే పెరిగింది. ఇప్పుడది ఆ పార్టీకి కీలకమయిన విజయం అవుతుందని భావిస్తోంది. తెలంగాణలో అధికప్రభావం చూపగలిగితే కనుక, బీజేపీ వెంటనే రెండో స్థానానికి, అతి త్వరలో అధికారస్థానానికి చేరుకోగలుగుతుంది. దక్షిణ భారతదేశంలో తమిళనాడుతో పాటు మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో పాగా కోసం బిజెపి అహరహరం అందుకే కృషి చేస్తోంది. డిఎంకె ఎత్తులకు పైఎత్తులు వేస్తోంది. వారు చేసే డీలిమిటేషన్, హిందీవ్యతిరేక ఆందోళనలను తనకు అనుకూలంగా మలచుకుంటోంది. తమిళనాడులో గత బీజేపీకి ప్రస్తుత బీజేపీకి పూర్తిగా తేడా కనిపిస్తోంది. రాష్ట్ర అధ్యక్షుడిగా అన్నామలై బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి క్షేత్రస్థాయిలో పార్టీ బలపడుతూ వస్తోంది. పాదయాత్రలతో పాటు.. డీఎంకే అవినీతిపై ఆయన ఆరోపణలు చేస్తూ.. ఆధారాలు విడుదల చేశారు. దీంతో డీఎంకే సైతం బీజేపీని టార్గెట్ చేయడం మొదలుపెట్టింది. దీంతో డీఎంకే, అన్నాడీఎంకే మధ్య పోరు.. డీఎంకే, బీజేపీగా అన్నామలై మార్చేశారు. ప్రధాని మోదీ సైతం తమిళనాడుపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇలా కేరళలోనూ ప్రయత్నాలు సాగుతున్నాయి. ఈ క్రమంలో బిజెపికి కేంద్రంలో అధికారంలో ఉండడం కలసి వస్తోంది.

# నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలి

## ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులకు ట్రక్ షీట్ అందించాలి

## కొనుగోలు కేంద్రాల నిర్వహకుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



ములుగు జిల్లా, మార్చి 21 (తీన్మార్ న్యూస్): జిల్లాలో పండించిన ప్రతి నాణ్యమైన గింజను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పక్కాగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు నిర్వహించిన శిక్షణ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రబీ (యాసంగి) ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా జరగాలని, జిల్లాలో దాదాపు 92,113 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా 145 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో ఉన్న రైతుల వివరాలు, రైతులు సాగు చేసిన భూ విస్తీర్ణం వివరాలు, వచ్చే పంట దిగుబడి వివరాలు ముందస్తుగా తెలుసుకోవాలని, షెడ్యూల్ ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చే విధంగా చూడాలని కలెక్టర్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా పూర్తిస్థాయిలో 145 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని 17 కంటే తక్కువ తేమ శాతంతో కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని,

రైతుల ధాన్యం నాణ్యతను వ్యవసాయ విస్తరణ అధికారులు పరిశీలించి ధ్రువీకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన మేర ప్యాడి క్లీనర్ లను ఏర్పాటు చేశామని, ధాన్యాన్ని తప్పనిసరిగా ప్యాడి క్లీనర్లతో శుభ్రం చేసిన తర్వాత మాత్రమే కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ట్రక్ షీట్ అందించాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కటింగ్ విధించడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో డిజిటల్ వేయింగ్ యంత్రాలను మాత్రమే వినియోగిస్తున్నామని, వాటి పనితీరును జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీల కొరత ఏర్పడితే వెంటనే సమాచారం అందించాలని, సకాలంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చే గన్ని బ్యాగుల నాణ్యతను ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పరిశీలించాలని, ఎం.ఎల్.ఎస్ పాయింట్ వద్ద సైతం గని బ్యాగుల నాణ్యత పరిశీలించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, సమస్య ఏదైనా ఏర్పడితే వెంటనే ఎలక్ట్రిషియన్ అందు బాటులో ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎక్కడ, ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని,

జిల్లా లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో వాట్సఅప్ గ్రూపులు తయారు చేశామని, కొనుగోలు ప్రక్రియలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటి కప్పుడు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్యాడ్ క్లీనర్లు పెట్టకపోయినా, వాటిని సరిగా వినియోగించకపోయినా, రైస్ మిల్లుల వద్ద కోత పెట్టినా, ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ట్రక్ షీట్ జారీ చేయకపోయినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,

మొదటి రోజు నుంచి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్ పి సదానందం, ఆర్డీఓ వెంకటేష్, డి ఎం జి సి సి ప్రతాప్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి షా ఫైజల్ హుస్సేని, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ రాం పతి, జిల్లా సహకార అధికారి సర్దార్ సింగ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, రవాణాశాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా రైస్ మిల్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్స్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల వర్ధంతి సభలను విజయవంతం చేయండి



## మతోన్మాద ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడుదాం

## ఓయూ ఇంజనిరింగ్ కళాశాల ప్రొఫెసర్ మారేడు వెంకట దాస్

హైదరాబాద్, మార్చి 21 (తీన్మార్ న్యూస్): ఈ నెల 23న కామ్రేడ్స్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 94వ వర్ధంతి సందర్భంగా డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 23 నుండి 29వరకు నిర్వహించ తలపెట్టిన కామ్రేడ్స్ భగత్ సింగ్ రాజు గురు సుఖదేవుల వర్ధంతి వారోత్సవాల గోడ పత్రికను ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణంలో డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ యొక్క గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ మారేడు వెంకట దాస్ మాట్లాడుతూ డెబ్బెయ్ ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఉచిత విద్య, వైద్యం అందించలేని స్థితిలో ఉన్న భారతదేశం ఉన్నదని, మోడీషా నాయకత్వంలో విదేశీ కార్పొరేట్ బహుళ జాతీ కంపెనీలకు అడవులను, ఖనిజాలను ధారదాత్తం చేస్తున్నారని, కామ్రేడ్స్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల ఉరిశిక్ష అమలు క్రమంలో వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం అనేది తెల్ల దొరలు పోయి నల్ల దొరలు వస్తారని వచ్చిన స్వాతంత్రం వట్టి బూటకపు స్వాతంత్రం అని వరన్నారని పేర్కొన్నారు. భారతదేశం ప్రజాస్వామ్య దేశమైనప్పటికీ ప్రజలకు అందాల్సిన రాజ్యాంగ ఫలాలు వారికీ అందడం లేదని, ఈ దేశంలో సంపన్నులు అధిక సంపన్నులుగా పేదలు నిరుపేదలుగా మారుతున్న క్రమంలో ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, విద్యార్థులు, మహిళలు రాజ్యాంగ బద్దంగా వారి హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. భారతదేశంలో ఆర్య బ్రాహ్మణ ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఆర్థిక ,రాజకీయ, సామాజిక రిజర్వేషన్ల కల్పించాలని వారన్నారు. అదే విధంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ శ్రావణ్ మాట్లాడుతూ కామ్రేడ్స్ భగత్ సింగ్,రాజు గురు, సుఖ్ దేవ్ ల పోరాట స్ఫూర్తిని అందిపుచ్చుకుని నూతన జాతీయ విద్యా విధానం -2020కి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని, అలాగే ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసేలా ప్రభుత్వాలపై పోరాటం చేయాల్సిన బాధ్యత ఈ దేశ యువతగా, విద్యార్థులుగా మనందరిపై ఉందని వారన్నారు. ఈ కార్యక్రమం లో డిఎస్ఎ రాష్ట్ర కో కన్వీనర్ గణేష్, సభ్యులు అరుణ్, అనూష, కృష్ణ, ప్రవీణ్, సాయిరామ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ విద్యార్థులకు తరగతులు నిర్వహణకు అవకాశం కల్పించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మార్చి 21 (తీన్మార్ న్యూస్): నర్సింగ్ విద్యార్థులకు తరగతులు నిర్వహణకు తాత్కాలికంగా ఆయుష్ భవనం వినియోగించడానికి అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య, నర్సింగ్, ఆయుష్, సీహెచ్‌సీ, టీజీఎంఎస్ఐడిసి ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఆయుష్ భవనంలోని రెండు అంతస్థులను నర్సింగ్ కళాశాల నిర్వహణకు కేటాయించాలని కలెక్టర్ సూచించారు. ప్రధాన ఆసుపత్రి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధి కార్యాలయం నుండి అవసరమైన సిబ్బందిని సర్దుబాటు చేసి, కళాశాల నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. నర్సింగ్ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని పేర్కొన్నారు. తాత్కాలికంగా భవనం వినియోగం గురించి కమిషనర్ తో మాట్లాడతానని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డా మధుసూదన్, ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డా నవీన్, వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాజేశం, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వరి, ఆయుష్ ఇంచార్జ్ తనూజా రాణి, టిజిఎంఎస్ఐడిసి డీఈ రాందేవ్, ఏ ఈ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి కృషి

## వివరాలు తెలిపితే.. గోప్యంగా ఉంచబడతాయి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు జిల్లా, మార్చి 21 (తీన్మార్ న్యూస్): సమాజానికి పెను సవాలుగా మారిన మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నిరోధానికి సంబంధిత శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్ లో జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై సమావేశంలో చర్చించి, వాటి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు అధికారులు సమన్వయంతో మరింత గట్టిగా పని చేయాలని అన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై గట్టి నిఘా పెడుతూ, వాటిని పూర్తి స్థాయిలో అరికట్టేందుకు అంకితభావంతో కృషి చేయాలని హితవు పలికారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రం సరిహద్దు మార్గం ద్వారా వీటిని రవాణా చేసే అవకాశాలు ఉన్నందున అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని, తనిఖీ కేంద్రాల వద్ద గట్టి నిఘా ఉంచాలని అన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు ఎక్కడి నుండి జిల్లాకు చేరుతున్నాయి, ఏయే ప్రాంతాల్లో ఎవరు వీటిని విక్రయిస్తున్నారు, ఏ ప్రాంతాలకు జిల్లా మీదుగా రవాణా జరుగుతోంది, స్థానికంగా ఎక్కడైనా గంజాయిని అంతర పంటగా సాగు చేస్తున్నారా అనే వివరాలకు పక్కాగా గుర్తిస్తూ, వాటి మూలాలను అడ్డుకోగలిగితే చాలా వరకు మత్తు పదార్థాల వినియోగాన్ని నియంత్రించవచ్చని సూచించారు. ఈ దిశగా పోలీస్, ఎక్సయిజ్, రవాణా తదితర శాఖలు సమన్వయంతో ముందుకెళ్లాలని కలెక్టర్ హితవు పలికారు. విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వాడినట్లు దృష్టి కి వస్తే వెంటనే 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలుపాలని, మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, డిఎస్పి, డి ఎస్ ఆర్ బీ కిషోర్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ పోలీస్ (నార్కోటిక్స్) సైదులు, ఎక్సయిజ్, ప్రొబేషన్ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, వాణిజ్య పన్నుల శాఖ అధికారి దుర్గేశ్వర్, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మన్, బీసి, మైనార్టీ సంక్షేమ శాఖ ల అధికారి రవీందర్, జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి చంద్రకళ, విద్యాశాఖ కోఆర్డినేటర్ సాంబయ్య, ట్రైబల్ వెల్ఫేర్ డి డి పోచం, కలెక్టరేట్ పర్యవేక్షకులు మహేష్ బాబు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అబద్ధాలతో సీఎం పాలన



- ఉచితంగా ఎల్ఆర్ఎల్ చేస్తామని మాటతప్పిన రేవంత్
- అందరికీ అందని రైతు భరోసా సాయం
- రైతు రుణమాఫీలోనూ మోసాలు
- శాసనసభ చర్చల్లో మాజీమంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, మార్చి 21:** రేవంత్‌రెడ్డి సర్కార్ చెప్పేవన్నీ అబద్ధాలేనని, వారు ఒకటి చెప్తే ఇంకోటి చేస్తారని.. రాష్ట్రంలో గందరగోళ పరిస్థితి ఉందని మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఎన్నికల ముందు మార్పు పేరుతో వాగ్దానాలు ఇచ్చారని, ఎన్నికల తర్వాత ఆ వాగ్దానాలను ఏమార్చరని అన్నారు. ఎన్నికల ముందు ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామన్నారని, ఇప్పుడేమో ఎల్ఆర్ఎస్ కోసం ప్రజల నుంచి ముక్కుపిండి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో రుణమాఫీకి రూ.31 వేల కోట్లు సమీకరించుకున్నట్లు చెప్పారని, రూ.20 వేల కోట్లు మాత్రమే మాఫీ చేసినట్లు ఒప్పుకున్నారని వెల్లడించారు. శాసన సభలో బడ్జెట్‌పై చర్చను హరీశ్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ఏడాది బడ్జెట్ రూ.2 లక్షల 91 వేల 159 కోట్లు అని గొప్పగా చెప్పుకున్నారు. ఇవి అవాస్తవిక అంచనాలని నేను ఆనాడే చెప్పాను. వారు కాదు పొమ్మన్నరు. రివైజ్డ్ ఎస్టిమేషన్‌లో రూ.27 వేల కోట్లు తక్కువ చేసి చూపారు. ముఖ్యమంత్రేమో రూ.60 నుంచి రూ.70 వేల కోట్లు తక్కువగా వస్తాయని స్వయంగా చెప్పారు. అంటే అంచనా అవాస్తవం అని తేలిపోయింది. ఈ కొటేషన్ ఎవరు చెప్పారోగానీ కాంగ్రెస్ కోసమే చెప్పారు. ఎన్నికలకు ముందు మార్పు పేరిట వాగ్దానాలు ఇచ్చారు. ఎన్నికలు అయ్యాక ఆ వాగ్దానాలనే ఏమార్చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వడ్డీ లేని రుణాలకు సంబంధించి ఈరోజు వరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేసింది లేదు. వడ్డీ లేని రుణాల పరిమితిని గత ప్రభుత్వంలో మేం ఇచ్చిన 5లక్షలకు మించి పెంచింది లేదు. ఇదే శాసనసభలో మేము అడిగిన ప్రశ్నకు సమాధానంగా 5లక్షల వరకే వడ్డీ అందుతుందని ప్రభుత్వమే స్పష్టంగా చెప్పింది. 5లక్షల వరకే వడ్డీ లేని రుణాలు అని మీరే అన్నరు. మళ్లీ మీరే తీసుకున్న మొత్తం రుణానికి వడ్డీ లేని రుణం అని ప్రచారం చేసుకుంటున్నరు. నేను భట్టి గారిని సూటిగా అడుగుతున్నా. మహిళా సంఘాలు తీసుకున్న మొత్తం రుణానికి వీఎల్ఆర్ వర్తిస్తుంది అనే ఉత్తర్వులు ఉంటే చూపండి. లేదా ఈ సభను తప్పుదోవ పట్టించినందుకు, మహిళా లోకాన్ని మోసం చేసిందనందుకు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నా. ఎకరానికి రూ.15 వేలు చెల్లిస్తామన్న సంకల్పం ఏమైంది. రైతులు, కౌలు రైతులకు రైతు భరోసా, రైతు బీమా ఇస్తామని చెప్పారు. ఇప్పుడు కౌలు రైతులను రైతులే చూసుకోవాలంటున్నారు. ఈసారి బడ్జెట్‌లో అసలు కౌలు రైతుల ప్రస్తావనే లేదు. మహిళా సంఘాలకు స్కూల్ యూనిఫామ్స్ కుట్టుకూలీ రూ.50 నుంచి రూ.75కు పెంచి ఇచ్చినట్లు చెప్పారు. రూ.75 కుట్టు కూలీ ఇచ్చిన మహిళా సంఘం పేరు చెప్పాలని లేకపోతే క్షమాపణ చెప్పాలి. ఇందిరమ్మ ఇండ్లకు నిధులు కేటాయించినట్లు చెప్పారు. కాంగ్రెస్ పాలనలో 4.5 లక్షల ఇండ్లు కాదు కాదా.. 4 ఇండ్లు కూడా కట్టలేదు. ఎస్సీ, ఎస్టీల ఇండ్లకు రూ.లక్ష అదనంగా కలిపి రూ.6 లక్షలు ఇస్తామన్నారు. ఈ సారి ప్రసంగంలో రూ.లక్ష మాయమైంది. దళిత, గిరిజనులను ప్రభుత్వం మో సం చేశారు. ఫసల్ బీమాకు రూపాయి ఇవ్వలేదని, ఫసల్ బీమా చేయట్లేదు. జాబ్ క్యాలెండర్.. జాబ్‌లెస్ క్యాలండర్ అయింది. ట్రిపుల్ ఆర్ ఉత్తరభాగానికి మా ప్రభుత్వ హయాంలో అనుమతులు తెచ్చామన్నారు. భూసేకరణకు రూ.1,525 కోట్లు పెట్టామని గత బడ్జెట్‌లో చెప్పారు. ఏడాదైనా ఒక్క ఎకరా సేకరించలేదు, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఆరు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తామని గత బడ్జెట్‌లో చెప్పారు, ఎన్ని ప్రాజెక్టులు పూర్తిచేసి.. ఎంత ఆయకట్టుకు నీళ్లిచ్చారో చెప్పాలి. ఆటో డ్రైవర్లకు రూ.12 వేలు, పంటలకు బోనస్ ఇస్తామని మోసం చేశారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, విద్యార్థులకు భరోసా కార్డు పేరుతో మోసం చేశారు. ఆదాయం పెంచి హామీలు నెరవేరుస్తామని ఎన్నికలకు ముందు చెప్పారు. కాంగ్రెస్ వైఫల్యం వల్ల రాష్ట్ర ఆదాయంపై ప్రభావం పడింది. రాష్ట్ర ఆదాయం క్షీణిస్తున్న సమయంలో ఏం చేయాలో భట్టి విక్రమార్క చెప్పాలి. ప్రభుత్వ వైఫల్యాలు సరిచేసుకోవాలి లేదా రేవంత్‌రెడ్డి ఫార్ములా ప్రకారం భూములు అమ్మాలి. ఎనుముల వారి పాలనలో ఎన్ని భూములు ఖతం పట్టిస్తారో తెలియదు. గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని వేలం చేయడం ద్వారా రూ.30 వేల కోట్లు రాబట్టాలని నిర్ణయించారు. టీజీఐఐసీ భూములు తాకట్టుపెట్టి రూ.10 వేల కోట్లు అప్పు తెచ్చారు. హెచ్ఎండీఏ భూములు తాకట్టుపెట్టి రూ.20 వేల కోట్లు అప్పు తెస్తామని చెప్పారు. ఆ రోజు ఫార్మాసిటీకి మేము భూములు సేకరిస్తుంటే ఆ రోజు అక్కడ భట్టి విక్రమార్క, సీతక్క పాదయాత్ర చేసి భూములు ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు.

# రోడ్లపై హరీష్ గొప్పలు

## బిఆర్ఎస్ హయాంలో గ్రామాలకు పెద్ద ఎత్తున రోడ్లు
## వికారాబాద్ జిల్లాలో రోడ్లు లేక పిల్లను ఇవ్వడం లేదన్న స్పీకర్
## దిమ్మతిరిగి షాక్‌కు గురైన హరీష్ రావు
## గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లలకే రోడ్లు వేశారన్న కోమటిరెడ్డి



**హైదరాబాద్, మార్చి 21:** వికారాబాద్ జిల్లాలో రోడ్లు లేక, గ్రామాల్లో పిల్లలు ఇవ్వలేని దస్థితి ఉందని స్పీకర్ ప్రసాదరావు ముక్తసరిగా చేసిన వ్యాఖ్య..బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రోడ్ల గురించి మాట్లాడిన హరీష్ రావుకు షాక్ తగిలినట్లు అయ్యింది. బడ్జెట్ చర్చలో హరీష్ రావు మాట్లాడుతూ.. బిఆర్ఎస్ హయాంలో ప్రతి గ్రామానికి, మండలానికి రోడ్డుల వేశామని అన్నారు. తమ ప్రభుత్వం గ్రామీణ రోడ్లకు అధికంగా ఖర్చుచేసిందని అన్నారు. దీనికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ధీటుగా జవాబిచ్చారు. గజ్వేల్, సిరిసిల్ల, సిద్దపేట తప్ప రాష్ట్రంలో ఎక్కడా రోడ్లు వేయలేదన్నారు. కాంగ్రెస్ హయాంలో వేసినవే తప్ప పదేళ్లలో ఎక్కడా లేవన్నారు. అలాగే ఈ మూడు నియోజకవర్గాల కోసం అన్ని నిధులను వాడారని దుయ్యబట్టారు. ఇదే సందర్భంలో స్పీకర్ ప్రసాదరావు జోక్యం చేసుకుని..వికారబాద్ జిల్లాలో రోడ్లులేక పిల్లలకు పెళ్లిళ్లు కావడం లేదని ముక్తసరిగా అన్నారు. ఈంతో హరీష్ రావుకు దిమ్మతిరిగినంత పనయ్యింది. రోడ్లపై మరోరోజు చర్చకు సిద్ధమని చెప్పి తప్పించుకున్నారు. అంతకుముందు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ...గ్రామీణ రోడ్లు, రాష్ట్ర రహదారులకు టోల్ విధించే ఆలోచన లేదని తెలిపారు. కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన 40 శాతం కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పారు. వారికి ఆరు నెలలు లేదా మూడు నెలలకు చెల్లిస్తామన్నారు. ప్రతి గ్రామం నుంచి మండలానికి డబుల్ రోడ్లు వేయిస్తామని తెలిపారు. భారాస హయాంలో సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్‌కే రోడ్లు వేశారని చెప్పారు. ఆ మూడు చోట్ల రోడ్లకు చివరికి సింగరేణి నిధులు కూడా వాడారని పేర్కొన్నారు. ఛాలెంజ్ చేస్తున్నా.. రాష్ట్రమంతా తిరిగి చూద్దామా అని హరీశ్‌రావుకు సవాల్ విసిరారు. కోమటిరెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు హరీశ్‌రావు తెలిపారు. భారాస హయాంలో ఆర్అండ్‌బీ పనుల గురించి లెక్కలు తీద్దామన్నారు. రోడ్ల గురించి ఒకరోజు ప్రత్యేకంగా చర్చిద్దామని హరీష్ చెప్పారు.

# బడ్జెట్‌పై చర్చలో పరస్పర విమర్శలు

## హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రులు

**హైదరాబాద్, మార్చి 21:** బడ్జెట్‌పై చర్చ సందర్భంగా విమర్శలు, ప్రతి విమర్శలు, సవాళ్లతో అసెంబ్లీ దద్దరిల్లింది. బడ్జెట్ చర్చలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు చేసిన విమర్శలపై అధికార పార్టీ సభ్యులు ఘాటుగా సమర్పించారు. సిఎం భాషపై హరీష్ రావు ప్రతి విమర్శలు చేశారు. దీంతో సభలో లేని నాయకుడిపై విమర్శలు చేయడం సరికాదని స్పీకర్ ప్రసాదరావు సూచించారు. ఒకానొక సందర్భంలో చేసిన వ్యాఖ్యలను అసెంబ్లీలో ప్రస్తావించడం దారుణమని మంత్రి శ్రీధర్ బాబు ఎదురుదాడి చేశారు. బిఆర్ఎస్ హయాంలో తమకు కనీసం ఐదు నిముషాలు కూడా మాట్లాడనిచ్చేవారు కాదని, ఇప్పటికే హరీష్ రావు రెండుగంటలకు పైగా మాట్లాడారని అన్నారు. సభా నాయకుడిని పట్టుకొని అజ్ఞానం అని మాట్లాడడం సరికాదని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హితవు పలికారు. కాంగ్రెస్ వారికి బుద్ధిమాంద్యం ఉందని మాట్లాడడం సరికాదని, విజ్ఞులైతే స్పీకర్ చెప్పింది విని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌పై శాసన సభలో సాధారణ చర్చ సందర్భంగా హరీష్ రావుకు భట్టి కౌంటర్ ఇచ్చారు. 'సభాపతితో కూడా వాగ్వాదం చేయడం సరికాదు, మాకు బుద్ధి ఉందో మీకు ఉందో లెక్కలు వేసుకుని చెబుతాం, సభా నాయకుడు, ప్రభుత్వ పెద్దల గురించి సరైన భాష వాడాలని సూచించారు. బడ్జెట్ పరిధి దాటి అడ్డగోలుగా మాట్లాడడం సబబుకాదని భట్టి హెచ్చరించారు. ఇకపోతే అదేపనిగా కెసిఆర్‌ను విమర్శించడం మాని పాలనపై దృష్టి పెట్టాలని హరీష్ రావు అన్నారు. భారాస హయాంలో చేసిన మొత్తం అప్పు రూ.4.22 లక్షల కోట్లు అని హరీశ్‌రావు అన్నారు. రాష్ట్రం దివాళా తీసిందని పదే పదే చెప్పవద్దని.. భారాసపై కోపంతో అప్పుల లెక్క ఎక్కువ చేసి చూపొద్దని కోరారు. ఇది అవాస్తవిక బడ్జెట్.. గాలి మేడల బడ్జెట్ అని తీవ్రంగా విమర్శించారు. కృష్ణా నదీ జలాలపై ఈ బడ్జెట్‌లోనే చర్చ పెట్టాలి. మీ నిర్వాకం వల్ల ఈ ఏడాది 34 శాతం వాడాల్సిన నీళ్లలో.. 24 శాతమే వాడారు. ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పంటలు ఎండుతున్నాయి. నీటిని రాబట్టడంలో ప్రభుత్వం ఎలా విఫలమైందో చర్చించాలి. తెలంగాణకు వరంగా ఉన్న సెక్షన్3ని భారాస సాధించింది. ట్రిబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపించాలి. తెలంగాణకు న్యాయబద్ధమైన 575 టీ-ఎంసీలను రాబట్టాలని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ అప్పు రూ.8.6 లక్షల కోట్లు-గా ఉందని భాజపా శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. రోజుకు రూ.1700 కోట్లకుపైగా కాంగ్రెస్ సర్కారు అప్పు చేస్తోందని విమర్శించారు. బడ్జెట్‌పై శాసనసభలో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిమిషానికి రూ.కోటికిపైగా కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు చేస్తోంది. రాష్ట్రంలో ఒక్కో వ్యక్తిపై రుణభారం రూ.2.27 లక్షలుగా ఉంది. పెద్ద ఎత్తున రుణాలుంటే తెలంగాణ ఎలా అభివృద్ధి చెందుతుందో చెప్పాలి. యూపీఏ కంటే ఎన్డీఏ హయాంలో ఆర్థిక సంఘం నిధులు పెరిగాయి. యూపీఏ హయాంలో రాష్ట్రాలకు కేంద్ర పన్నుల్లో 32 శాతం వాటా ఉండేది. అప్పుడు కేంద్ర పన్నుల్లో వాటా 2-3 శాతం కూడా పెంచలేదు. మోదీ ప్రభుత్వం వచ్చాక కేంద్ర పన్నుల్లో వాటా 10 శాతం పెంచి 42 శాతం చేశారు. పన్నుల్లో వాటా పెంచాక కూడా కేంద్రాన్ని విమర్శించడం సరికాదని ఆయన అన్నారు.



# తెలంగాణ పరువు తీసిందెవరు?

**హైదరాబాద్, మార్చి 21:** శాసన మండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వర్సెస్ మంత్రి సీతక్క మధ్య మాటల యుద్ధం జరిగింది. ముఖ్యమంత్రి రాష్ట్రం పరువు తీస్తున్నారని కవిత చేసిన వ్యాఖ్యలకు మంత్రి సీతక్క ఘాటుగా స్పందించింది. రాష్ట్ర పరువు తీసింది ఎవరని ఎదురు ప్రశ్నించారు. మీ కుటుంబమే రాష్ట్ర పరువు తీసింది.. మాకు డిల్లీ వ్యాపారాలు తెలియవు.. ఢిల్లీ వ్యాపారాలతో రాష్ట్రం పరువు తీసింది మీరు, మీ కుటుంబం అని మండిపడింది. కాంగ్రెస్ పార్టీది త్యాగాల చరిత్ర.. కరప్షన్ కి కేర్ ఆఫ్ అడ్రస్ బీఆర్ఎస్.. మహిళలకు అడుగడుగున అన్యాయం చేసింది టీ-ఆర్ఎస్.. మొదటి ఐదు సంవత్సరాల్లో మంత్రి పదవిలో మహిళలు లేరు, మహిళా కమిషన్ కి సభ్యులు లేరు.. మహిళలు పొదుపు చేసుకున్న 1800 కోట్ల అభయ హస్తం నిధులు ఇవ్వలేదు.. పావలా వడ్డీ ఇవ్వలేదు.. మహిళ సంఘాలకు ఇవ్వాల్సిన రూ. 3700 కోట్ల వడ్డీలు చెల్లించలేదు అని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేసారు. తెలంగాణను మీరు సస్యశ్యామలం చేస్తే, రైతులు ఎందుకు ఇబ్బందులు పడ్డారని మంత్రి సీతక్క ప్రశ్నించింది. మేము పంట కాలువలు మూసివేసినట్లు-గా టీ-ఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తుంది.. బీఆర్ఎస్ పార్టీ డీఎన్ఏ లోనే కరప్షన్ ఉంది.. ఇష్టానుసారంగా ఎస్టిమేషన్స్ పెంచి దోచుకుతున్నారు.. మీరు నోటిఫికేషన్లు ఇస్తే నియామకాలను ఎవరు అడ్డుకున్నారు అని అడిగారు. మీరు చేయలేని ఉద్యోగాల భర్తీ మేం చేస్తున్నాం.. 59 వేల ఉద్యోగాలను భర్తీ చేశాం.. మీరు అన్ని చేస్తే ప్రజలు ఎందుకు ఓడిస్తారు.. టీ-ఆర్ఎస్ పెద్దలు ఆత్మ పరిశీలన చేసుకోవాలని తెలిపింది. మీరు బంఫర్ మెజారిటీ-తో అధికారంలోకి రాలేదు.. మీరు మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు 63 సీట్లతో వచ్చారు అని తెలిపింది. మేము 65 సీట్లతో అధికారులకు వచ్చాం.. 10 ఏళ్లలో ఎన్ని ఇండ్లు ఇచ్చారని అడిగింది. ప్రజలకు ఇండ్లు ఇవ్వలేదు కాబట్టి మిమ్మల్ని ప్రజలు ఇంట్లో కూర్చోబెట్టారు.. మేము వచ్చి 15 నెలలు అయింది.. అప్పుడే అన్ని కావాలన్నట్టు-గా అక్కసు వేల కక్కుతున్నారు అని మండిపడింది. అయితే, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలు దేశం కోసం ప్రాణాలు అర్పించారు.. వారి పేరు స్కీమ్స్ కి పెడితే ఎందుకంత కడుపు మంట అని ఎమ్మెల్సీ కవితను మంత్రి సీతక్క ప్రశ్నించింది. మీరు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇవ్వలేదు.. ఎన్నో హామీలు తుంగలో తొక్కారు.. రాష్ట్రం పరువు తీసింది మీరే.. తప్పుడు ప్రచారం చేయొద్దు.. ఎఫ్ఆర్బీఎం నిబంధనలకు విరుద్ధంగా అప్పల కోసమే కార్పొరేషన్లను ఏర్పాటు- చేశారు.. మీరు ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది అని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు.

# బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ప్రజల ప్రయోజనాలు పట్టవు

## ఆ రెండు పార్టీలకు ఓట్లు.. సీట్లే ముఖ్యం : కేటీఆర్

**హైదరాబాద్, మార్చి 21:** బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు వారి స్వప్రయోజనాలే ముఖ్యమని.. ఎన్నడూ రాష్ట్ర ప్రజల ప్రయోజాల గురించి పట్టించుకున్న పాపానపోలేదని మాజీమంత్రి కేటీఆర్ విమర్శించారు. ఒకవేళ తెలంగాణ ప్రజల గురించి ఆలోచిస్తే ఈపాటికే ఇంకా ఎంతో అభివృద్ధి సాధించేవారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ఎప్పటికీ ఓట్లు, సీట్లే ముఖ్యమని ఆ రెండు పార్టీలకు తెలంగాణ ప్రయోజనాలు, అభివృద్ధి, ఆకాంక్షలు పట్టవని విమర్శించారు. ఆ పార్టీల ప్రజాప్రతినిధులు కొత్త పరిశ్రమలు కావాలని అడగరని, ఉన్న పరిశ్రమలను ఉంచాలని కోరరని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూల్చే పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా, తూకానికి అమ్మే పనిలో కేంద్రంలోని బీజేపీ సర్కార్ ఉన్నాయని మండిపడ్డారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టరని, ఆదిలాబాద్‌లో సీసీఐ ఫ్యాక్టరీ వేలానికి పెడ్తరని ధ్వజమెత్తారు. అందుకే మంటికైనా ఇంటోడే కావాలని ఊరికే అనలేదన్నారు. 'బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టరు... ఆదిలాబాద్‌లో సీసీఐ ఫ్యాక్టరీ వేలానికి పెడ్తరు. బీజేపీ నుంచి ఎనిమిది మంది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒక్కరూ నోరు తెరిచి దీని గురించి మాట్లాడరు. కాంగ్రెస్ నుంచి ఎనిమిది మంది ఎంపీలు, 64 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒక్కరూ ఈ అన్యాయాన్ని ప్రశ్నించరని నిలదీశారు. ఈ కాంగ్రెస్, బీజేపీలకు ఎప్పటికీ ఓట్లు, సీట్లే ముఖ్యం. తెలంగాణ ప్రయోజనాలు, తెలంగాణ అభివృద్ధి, తెలంగాణ ఆకాంక్షలు ఈ పార్టీలకు పట్టవు.' అని కేటీఆర్ విమర్శించారు.

# అప్పులు ఘనం.. అభివృద్ధి శూన్యం

## శాసనమండలి వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నిరసన




**హైదరాబాద్, మార్చి 21:** 15 నెలల్లోనే లక్షా 50వేల కోట్లు అప్పు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు, రాష్ట్రానికి ఏం మేలు చేసిందో చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. అప్పులపై నాటి బీఆర్ఎస్ పార్టీని విమర్శించి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ చేస్తున్నదేమిటో అని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు శాసనమండలి ఆవరణలో వినూత్న నిరసన తెలిపారు. అప్పులు ఘనం.. అభివృద్ధి శూన్యం అంటూ ప్లకార్డులతో నిరసన వ్యక్తంచేశారు. అప్పులు ఆకాశంలో, అభివృద్ధి పాతాళంలో అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. రూ. లక్ష 58 వేల కోట్ల అప్పు చేసి ఎంతమంది మహిళలకు రూ.2500 ఇచ్చారని ప్రశ్నించారు. రూ.లక్ష 58 వేల కోట్ల అప్పు చేసి ఎంతమంది వృద్ధులకు రూ.4 వేల పెన్షన్ ఇచ్చారన్నారు. ఎంత మంది ఆడపిల్లలకు స్కూటీలు ఇచ్చారని, తులం బంగారం ఎంతమందికి ఇచ్చారని నినదించారు. 15 నెలల్లో రూ.1.58 లక్షల కోట్లు అప్పుచేసినా అభిమాత్రం సున్నా అని విమర్శించారు. అనంతరం మండలిలో ప్రతిపక్షనేత మధుసూదనాచారి మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. శాసనమండలిలో ప్రశ్నోత్తరాలు రద్దు చేయడం ఖండిస్తున్నామన్నారు. సభలో ప్రజల సమస్యలు చర్చించడం లేదని, కేవలం బిల్లులు ప్రవేశపెట్టడం పాస్ చేయించుకోవడమే జరుగుతున్నదని మండిపడ్డారు. ప్రశ్నోత్తరాల వల్ల ప్రజల సమస్యలు సభ దృష్టికి వచ్చేవన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. తూతూ మంత్రంగా సభను నడిపిస్తున్నరని, పనిగంటలు తగ్గించారన్నారు. సభలో చర్చించే అవకాశం లేకున్నా ప్రజా క్షేత్రంలో పోరాడుతామని స్పష్టం చేశారు. 15 నెలలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రూ.లక్ష 58 వేల కోట్ల అప్పు చేశామని చెబుతున్నారని, 9 ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పు కేవలం 4 లక్షల 17 వేల కోట్లు అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. రేవంత్ రెడ్డి 15 నెలల్లోనే లక్ష 58 వేల కోట్ల అప్పు చేశారని, పదే పదే ప్రజల్లో కేసీఆర్‌ను బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇది సభను, ప్రజలను తప్పు పట్టించడమేమనని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ప్రతి అప్పుకు కరెక్ట్ లెక్కలు ఉన్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పులు, ఖర్చులపై శ్వేతపత్రం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌పై ఈ రోజు ప్రభుత్వం చేసిన అప్పులను ఎండగడుతామన్నారు.

## గుజరాత్ టైటాన్స్ కోసం టైటిల్ అందించడమే నా లక్ష్యం

### టీమిండియా స్టార్ బౌలర్ మహ్మద్ సిరాజ్




టీమిండియా స్టార్ బౌలర్ మహ్మద్ సిరాజ్‌ను రీసెంట్‌గా ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం ఎంపిక చేయలేదన్న సంగతి తెలిసిందే. అందుకు గల కారణాన్ని కూడా కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. పాత బంతితో సిరాజ్ ఎక్కువ ప్రభావం చూపలేకపోతున్నాడని రోహిత్ అన్నాడు. తాజాగా ఐపీఎల్ 2025 ప్రారంభం కానున్న నేపథ్యంలో.. ఈ విషయంపై సిరాజ్ కాస్త ఘాటుగానే స్పందించాడు."నేను గతంలో పాత బంతితో అత్యధిక వికెట్లు తీశాను. ప్రపంచంలోని టాప్ 10 ఫాస్టెస్ట్ బౌలర్స్‌లో ఒకడిని. నా ఎకానమి రేట్ కూడా లోగా ఉంది. నా గణాంకాలే నా ప్రదర్శన ఎలా ఉందో చెబుతాయి. నేను కొత్త బంతితో, పాత బంతితో.. రెండితోనూ బాగా రాణించాను. ప్రస్తుతం నాకు దొరికిన సమయంలో ఫిట్‌నెస్‌తో పాటు బౌలింగ్‌పై పూర్తి దృష్టి సారించాను. కొత్త బాల్ తో పాటు పాత బంతితోనూ ప్రాక్టీసింగ్ చేస్తున్నాను. అలానే నెమ్మది బంతులు, యార్కర్స్‌పై కూడా దృష్టి సారించాను. ఐపీఎల్ లో బాగా రాణించి, గుజరాత్ టైటాన్స్ కోసం టైటిల్ అందించడమే నా లక్ష్యం." అని సిరాజ్ చెప్పుకొచ్చాడు.ప్రస్తుతం సిరాజ్ అన్న మాటలు చర్చనీయాంశంగా మారాయి. ఛాంపియన్స్ ట్రోఫీలో తనను ఎంపిక చేయకపోవడంపై వచ్చిన ఫ్రస్టేషన్‌ను.. అతడు ఐపీఎల్‌లో ఏ విధంగా చూపించి రాణిస్తాడో అని క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కాగా, ఈ ఐపీఎల్ 2005 సీజన్ కోసం జరిగిన మెగా వేలంలో సిరాజ్‌ను ఆర్సీబీ విడిచిపెట్టింది. దీంతో గుజరాత్ టైటాన్స్ సిరాజ్ ను 12.25 కోట్లకు కొనుగోలు చేసింది. ఆ జట్టులో అత్యధిక ధరకు అమ్ముడుపోయిన రెండో ఆటగాడు సిరాజే కావడం విశేషం.

## బీసీసీఐ రూల్స్‌ను ఉల్లంఘించిన ఆర్సీబీ ఆటగాళ్లు

క్రికెట్ అభిమానులు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తోన్న మెగా పండగ ఐపీఎల్ 2025 వచ్చేసింది. తొలి మ్యాచ్ ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరగనుండగా.. ఇప్పటికే ఆర్సీబీ వర్సెస్ కేకేఆర్ జట్లు మైదానానికి చేరుకుని ప్రాక్టీస్ సెషన్ ను మొదలు పెట్టేశాయి. అయితే ఈ మ్యాచ్‌కు ముందు ఇప్పుడు ఆర్సీబీ ప్లేయర్స్ చిక్కుల్లో పడే అవకాశం కనిపిస్తోంది. అందుకు కారణం బీసీసీఐ రూల్స్‌ను బెంగళూరు జట్టు ఆటగాళ్లు ఉల్లంఘించడమే.రీసెంట్‌గా బీసీసీఐ.. 10 పాయింట్లతో నియమావళిని రూపొందించి, ఆటగాళ్లు పాటించాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. అందులో ఒకటి.. ఏ మ్యాచ్ కోసమైనా స్టేడియానికి జట్టు ఆటగాళ్లంతా ఒకే బస్సులో ప్రయాణించి, తిరిగి అదే బస్సులో అందరూ కలిసి వెళ్ళడం. ఎవరూ కూడా వ్యక్తిగత వాహనాల్లో ప్రయాణించకూడదు. ఐపీఎల్ టీమ్ క్రికెటర్స్ కు కూడా ఇదే వర్తిస్తుందని సమాచారం. కానీ తాజాగా జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్ లో అలా జరగలేదు.ఈ ప్రాక్టీస్ మ్యాచ్ లో కోహ్లీని చూసేందుకు జనం ఎగబడ్డారు. దీంతో అతడు మ్యాచ్ అయ్యాక బయటకు వెళ్లేందుకు కష్టపడాల్సి వచ్చింది. ఓ దశలో అతడు టీమ్ బస్ కాకుండా, వ్యక్తిగత కారులో మైదానం వీడుతాడని కూడా వార్తలు వచ్చాయి. కానీ విరాట్ చివరికి జట్టుతోనే కలిసి బస్సులో ప్రయాణించాడు. ఆ సమయంలో తన అభిమానులకు ఆటోగ్రాఫ్ లు కూడా ఇచ్చాడు. అయితే ఆర్సీబీ ప్లేయర్స్ కృనాల్ పాండ్య, భువనేశ్వర్ కుమార్, హెజిల్‌వుడ్ బీసీసీఐ రూల్స్ ను ఉల్లంఘించారని తెలిసింది. వాళ్లు తిరిగి బయలుదేరేటప్పుడు టీమ్ బస్సులో కాకుండా కారులో వెళ్లారట. ఇది కాస్త కెమెరా కంటికి చిక్కింది. దీంతో వీరిపై ఇప్పుడు బీసీసీఐ ఏమైనా చర్యలు తీసుకుంటుందా అని క్రికెట్ అభిమానుల మదిలో ప్రశ్నలు మెదులుతున్నాయి.




# ఘనంగా జరగనున్న ఐపీఎల్ ప్రారంభోత్సవం

### సందడి చేయనున్న బాలీవుడ్ స్టార్లు, సింగర్స్! శ్రేయా ఘోషల్, దిశా పటానీ పాల్గొనే చాన్స్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 18వ ఎడిషన్ మార్చి 22న ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్‌లో ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌కు ముందు ఐపీఎల్ ప్రారంభోత్సవాన్ని బీసీసీఐ గ్రాండ్‌గా నిర్వహించనుంది. ఈ ఓపెనింగ్ సెర్మనీలో పలువురు బాలీవుడ్ స్టార్స్ సందడి చేయనున్నారు. అలాగే సింగర్స్ తమ గాత్రంతో ఫ్యాన్స్?ను అలరించనున్నారు.ప్రముఖ రాపర్ కరణ్ ఆజ్లా ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఓపెనింగ్ సెర్మనీలో సందడి చేయనున్నారని బుధవారమే ( మార్చి 19న) తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఐపీఎల్ పోస్ట్ చేసింది. ఈ క్రమంలో పోస్టర్‌ను సైతం షేర్ చేసింది. "గొప్ప వైబ్ చెక్ కోసం సిద్ధంగా ఉండండి" అని పోస్ట్‌కు క్యాప్షన్ కూడా ఇచ్చింది. ప్రముఖ సింగర్ శ్రేయా ఘోషల్, బాలీవుడ్ నటి దిశా పటానీ కూడా ఐపీఎల్?లో సందడి చేయనున్నారు. ఈ మేరకు ఇటీవలే ఐపీఎల్ తన ఎక్స్ హ్యాండిల్?లో పోస్ట్ చేసింది. శ్రేయా ఘోషల్ ట్యూన్?లను ఆస్వాదించడానికి సిద్ధమవ్వండని పేర్కొంది. "టాటా ఐపీఎల్ 18వ సీజన్ ప్రారంభోత్సవంలో శ్రేయా ఘోషల్ వేదికపైకి వచ్చినప్పుడు, ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా సింఫొనీ కోసం మిమ్మల్ని మీరు సిద్ధం చేసుకోండి!" అని పోస్ట్‌లో రాసుకొచ్చింది.బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దిశా పటానీ కూడా ఐపీఎల్ ఓపెనింగ్ సెర్మనీలో 3సందడి చేయనున్నారు.

ఈ విషయాన్ని ఐపీఎల్ తన ఎక్స్ హ్యాండిల్ ద్వారా ధ్రువీకరిస్తూ పోస్ట్ చేసింది. 'ఐపీఎల్ 18వ ఎడిషన్ ను గత సీజన్ కంటే గ్రాండ్‌గా జరుపుకోవాలి. వేదికను ఊపేయడానికి దిశా పటానీ కంటే మంచి వ్యక్తి ఎవరు టాటా ఐపీఎల్ 18 ప్రారంభోత్సవ వేడుకను మిస్ అవ్వకండి.' అని రాసుకొచ్చింది.

## కొలకత్తాలో భారీ వర్షాలు

### ఐపీఎల్ ఫస్ట్ మ్యాచ్ రద్దయ్యే అవకాశం

### ఆరెంజ్ ఆలెర్ట్ ఇష్యూ చేసిన వాతావరణ శాఖ



ఆదిలోనే హంసపాదు అన్నట్లుగా ఐపీఎల్ 2025 తొలి మ్యాచే జరిగే పరిస్థితులు కనిపించడం లేదు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఈనెల 22న కోల్ కతా నైట్ రైడర్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య ఐపీఎల్ ఆరంభ మ్యాచ్ జరిగబోదని తెలుస్తోంది. గురువారం నుంచి ఆదివారం వరకు భారీ వర్షాలు, పిడుగులతో కూడిన వర్షాలు పడనున్న నేపథ్యంలో శనివారం ఈ మ్యాచ్ జరిగే అవకాశాలు లేవని తెలుస్తోంది. మ్యాచ్ రోజు సాయంత్రం.. దాదాపు 90 శాతం భారీ వర్షం పడే అవకాశమున్నట్లు సమాచారం. ఇప్పటికే ఆరెంజ్ ఆలెర్ట్ ఇష్యూ చేసిన వాతావరణ శాఖ, దాన్ని యెల్లో అలెర్టు కు మార్చనుంది. ఇక ఇరుజట్ల మధ్య కనీసం ఫలితం తేలేంత సమయం కూడా మ్యాచ్ జరిగే అవకాశం లేదని సమాచారం. గత సీజన్ లో విజేతగా నిలిచిన కోల్ కతా నైట్ రైడర్స్ డిఫెండింగ్ చాంపియన్ గా బరిలోకి దిగుతోంది. సొంతగడ్డ ఈడెన్ గార్డెన్స్ లో జరిగే తొలి మ్యాచే రద్దు కానుడటంపై ఆ జట్టులో కాస్త ఆందోళన నెలకొంది. అయితే ఐపీఎల్ ప్రారంభ మ్యాచ్ కావడంతో అందరి దృష్టి ఈ మ్యాచ్ పైనే నెలకొంది. ఇప్పటికే ప్రారంభోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లు చేశారు. సింగర్ శ్రేయా ఘోషల్, నటి దిశా పటానీ, పాట, ఆటలతో అభిమానులను ఉర్రుతలూగించేందుకు ఏర్పాట్లు చేశారు. అయితే వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో ఈ ఏర్పాట్లపై నీలి నీడలు కమ్ముకున్నాయి. ఇక మెగాటోర్నీలో మూడో టైటిల్ సాధించిన కోల్ కతా .. సొంతగడ్డపై శనివారం జరిగే మ్యాచ్ లో శుభారంభం చేయాలని భావించింది. అయితే వరుణుడు మాత్రం మ్యాచ్ కు అడ్డంకిగా మారే అవకాశముందని తెలుస్తోంది. మరోవైపు మూడుసార్లు రన్నరప్ ఆర్సీబీ కూడా ఈ మ్యాచ్ పై ఆశలు పెట్టుకుంది. తొలి మ్యాచ్ లో గెలిచి సత్తా చాటాలని ప్రణాళికలు రచిస్తోంది. అయితే తాజాగా రద్దు మాట వినిపస్తుండటంతో ఆ జట్టులోనూ గుబులు నెలకొంది. ఇక ఐపీఎల్లో కోల్ కతాకు కలిసి రావడం లేదు. తొలి మ్యాచ్ కు వరణుడి గండం ఉండటంతో వచ్చేనెల 6న జరిగే మ్యాచ్ కు వేరే స్టేట్ కు షిఫ్ట్ అయ్యే అవకాశం కనిపిస్తోంది. లక్నో సూపర్ జెయింట్స్ జట్టుతో కోల్ కతా ఈ మ్యాచ్ ఆడాల్సి ఉంది. అయితే ఏప్రిల్ 6న శ్రీరామనవమి ఉండటంతో మ్యాచ్ నిర్వహణ భద్రతా ఏర్పాట్లు తమ వల్ల కావని బెంగాల్ పోలీసులు చేతులెత్తేశారు. దీనిపై సమీక్షించిన బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ (క్యాబ్) అధ్యక్షుడు స్నేహాశీష్ గంగూలీ.. మ్యాచ్ ను అసోంలోని గువాహటికి తరలించే అవకాశమున్నట్లు పేర్కొన్నారు.ఇప్పుడున్న పరిస్థితుల్లో మ్యాచ్ ను రీ షెడ్యూల్ చేసే అవకాశం లేదని, అందుచేత మ్యాచ్ ను తరలించనున్నట్లు తెలిపారు. నవమి రోజున బెంగాల్లో దాదాపు 20వేలకు పైగా ఊరేగింపులు జరుగుతాయని, ముందస్తుగా బీజేపీ నాయకుడు సువేందు అధికారి హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఆ రోజు మ్యాచ్ భద్రతపై నీలి నీడలు కమ్ముకున్నాయి. గతేడాది కూడా ఇలాంటి సమస్యే ఎదురైతే మ్యాచ్ రీ షెడ్యూల్ చేశారు. కానీ ఈసారి మ్యాచ్ ను షిఫ్ట్ చేయడానికే మొగ్గు చూపుతున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఫ్యాన్ పార్క్

### ఐపీఎల్ 2025 సీజన్ కోసం ఏర్పాటు

క్రికెట్ అభిమానులకు కిక్ ఇచ్చే సమయం రానే వచ్చింది. శనివారం నుంచి ప్రతి రోజూ పండగే. రోజంతా అవే ఊసులు. ఆఫీస్ కాంటీనుల్లో బస్టాపుల్లో, సెలూన్ షాపుల్లో ఎక్కడ చూసినా ఇదే డిస్కషన్. సోషల్ మీడియాలో సరే సరే. దీన్ని మరింతగా జనాల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తోంది బీసీసీఐ. అందుకే ప్రత్యేకంగా దేశవ్యాప్తంగా ఫ్యాన్ పార్క్‌లు ఏర్పాటు చేస్తోంది. ఈసారి ఐపీఎల్ ఫ్యాన్ పార్క్‌లను 23 రాష్ట్రాల్లోని 50 నగరాల్లో ఏర్పాటు చేయనున్నారు. %ఖూా% 2025 ఎడిషన్ మార్చి 22 ప్రారంభమై మే 25 వరకు సాగనుంది. ఈ మ్యాచ్‌లు జరిగే పది వారాల పాటు ఈ ఫ్యాన్ పార్క్‌లు క్రికెట్ అభిమానులను అలరించనున్నాయి. ఈశాన్యంలోని టిన్సుకియా (అస్సాం) నుంచి దక్షిణాన కొచ్చి (కేరళ) వరకు, ఉత్తరాన అమృత్సర్ (పంజాబ్) నుంచి పశ్చిమాన గోవా వరకు ఫ్యాన్స్ పార్క్‌లు ఏర్పాటు చేసింది. ఈ ఫ్యాన్ పార్కుల్లో మ్యాచ్‌ను ప్రత్యక్ష ప్రసారంతోపాటు అనేక ఎంటర్‌టైన్మెంట్ ఈవెంట్స్ ఆకట్టుకోనున్నాయి. సంగీతం, వినోదం, ఫుడ్ కోర్టులు, పిల్లల ఆట జోన్, వర్చువల్ బ్యాటింగ్ జోన్, నెట్స్ ద్వారా బౌలింగ్, ఫేస్-పెయింటింగ్ జోన్‌లు, రెప్లికా డగౌట్‌లు, చీర్-ఓ-మీటర్, 360 డిగ్రీల ఫోటోసహా ఫుల్ ప్యాక్‌తో ఈ ఫ్యాన్‌ప్యార్కులు




సిద్ధమయ్యాయి. తొలిసారిగా 2015లో ఈ ఫ్యాన్ పార్క్ కాన్సెప్టును ప్రారంభించారు. అప్పటి నుంచి క్రికెట్ అభిమానులకు అనేక అనుభూతులు పంచుతోంది. దేశంలోని ప్రతి మూలకు ఐపీఎల్ థ్రిల్‌ను తీసుకెళ్లడంలో విజయం సాధించింది. దీన్ని మరింత దూరం తీసుకెళ్లేందుకు ఇప్పుడు మరిన్ని నగరాల్లో విస్తరించింది. ఈ సీజన్‌లో మొదటి ఫ్యాన్ పార్క్‌లు రోహ్‌తక్ (హర్యానా), బికనీర్ (రాజస్థాన్), గ్యాంగ్‌టక్ (సిక్కిం), కొచ్చి (కేరళ), కోయంబత్తూర్ (తమిళనాడు)లలో ప్రారంభమవుతాయి. వారాంతంలో వివిధ రాష్ట్రాల్లోని నగరాల్లో ఈ ఫ్యాన్ పార్క్‌లు ఏర్పాటు చేయనున్నారు. ఎక్కువ మంది అభిమానులతో ఎంగేజ్ అయ్యేలా వీటిని ఏర్పాటు చేస్తున్నారు. తొలిసారిగా ఈ సీజన్‌లో ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడలో ఫ్యాన్ పార్క్ ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఉంది. ఇప్పుడు మరొకటి యాడ్ చేశారు. తెలంగాణలో చూసుకుంటే రెండు ప్రాంతాల్లో ఈ ఫ్యాన్ పార్క్‌లు ఉన్నాయి. ఒకటి నిజామాబాద్‌లో ఉంటే రెండోది వరంగల్‌లో ఉంది. దిమాపూర్ (నాగాలాండ్), కారైకల్ (పుదుచ్చేరి), మంభుం, పురులియా (పశ్చిమ బెంగాల్), రోహ్‌తక్, టిన్సుకియాలలో కూడా తొలిసారి ఐపీఎల్ ఫ్యాన్ పార్క్‌లు ఏర్పాటు చేస్తున్నారు. "ఐపీఎల్ టోర్నమెంట్‌ను భారతదేశంలోని ప్రతి అభిమానికి చేరువ చేసేందుకు ఫ్యాన్ పార్కులదే కీలకపాత్ర" అని ఛైర్మన్ అరుణ్ సింగ్ ధుమాల్ అన్నారు. దీన్ని వివిధ ప్రాంతాల్లో అచ్చం స్టేడియం అనుభూతి ఇచ్చేలా వీటిని రూపొందించామన్నారు. అక్కడు వచ్చిన అభిమానులు స్టేడియంలో ఉన్న ఫీలింగ్ కలిగించడమే తమ లక్ష్యమని అని అన్నారు. దీని వల్ల దేశవ్యాప్తంగా క్రికెట్ అభిమానులతో ఐపీఎల్ బంధాన్ని మరింత బలోపేతం చేస్తుంది అభిప్రాయపడ్డారు. గౌరవ కార్యదర్శి దేవజిత్ సైకియా మాట్లాడుతూ... ఫ్యాన్ పార్కులను స్టేడియంలకు మించి అభిమానులను ఆకట్టుకునే చేయాలనే మా నిబద్ధతను నిదర్శనం. 2015లో ప్రారంభించినప్పటి నుంచి లక్షల మంది అభిమానులకు IPL థ్రిల్ అందించింది, మరపురాని అనుభవాలు కలిగించింది. ఈ సారి షెడ్యూల్ 50 నగరాలను కవర్ చేస్తున్నాం. అనుభవాన్ని మరింత మంది అభిమానుల వద్దకు తీసుకెళ్లడానికి ఉత్సాహంగా ఉన్నాం. క్రికెట్ స్ఫూర్తి, మాయాజాలం దేశంలోని ప్రతి మూలకు చేరుకుంటుందని ఆశిస్తున్నాన." అని తెలిపారు.



# సమంతకు ఓటీటీ అవార్డు

టాలీవుడ్ స్టార్ నటి సమంతకు ఓటీటీ ఉత్తమ నటి అవార్డు దక్కింది. సామ్ నటించిన వెబ్ సిరీస్ 'సిటాడెల్ : హనీ బన్నీ' లో ఉత్తమ నటన కనబరిచినందుకు ఓ మీడియా సంస్థ సమంతను ఈ పురస్కారంతో సత్కరించింది. దీన్ని గెలుచుకోవడంపై సామ్ సంతోషం వ్యక్తం చేసింది. ప్రతికూల పరిస్థితుల మధ్య ఈ సిరీస్‌ను పూర్తి చేయడమే తనకు ఒక అవార్డు అని పేర్కొంది. రాజ్ అండ్ డీకే, వరుణ్ ధావన్ వల్లే తాను ఈ సిరీస్‌ను విజయవంతంగా పూర్తి చేయగలిగినట్లు చెప్పుకొచ్చింది. ఈ సిరీస్‌ను కంప్లీట్ చేయడం కోసం వారు ఎంతో ఓపికతో వ్యవహరించారని, తనను ఎంతో జాగ్రత్తగా చూసుకున్నారని తెలిపింది. తనను నమ్మిన వారందరికీ ఈ అవార్డును అంకితం చేస్తున్నట్లు సామ్ చెప్పుకొచ్చింది.

# అప్పటికీ.. ఇప్పటికీ శ్రీయది ఒకటే అందం


టాలీవుడ్ సీనియర్ నటి శ్రీయా శరన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఒకప్పుడు వరస సినిమాలతో మంచి ఫేమ్ సంపాదించుకుంది ఈ చిన్నది. తెలుగు చిత్ర పరిశ్రమలో అందరి స్టార్ హీరోల సరసన నటించడమే కాకుండా లేడీ ఓరియెంటెడ్ ఫిల్మ్స్‌తో కూడా తన సత్తా చాటింది. ఇక చాలా కాలంగా ఈ బ్యూటీ అంతగా సినిమాలు చేయడం లేదు. ముఖ్యంగా కరోనా తర్వాత సినిమాలకు గుడ్ బై చెప్పి తన కూతురును చూసుకుంటూ ఉంది. ఈ మధ్య ఈ అమ్మడు పలు సినిమాల్లో స్పెషల్ పాత్రల్లో కనిపిస్తూ సందడి చేస్తుంది. ఇక సినిమాల్లో కంటే ఈ బ్యూటీ ఈ మధ్య సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్‌గా ఉంటుంది. వరస ఫొటో షూట్స్‌తో కుర్రకారు మతిపొగొడుతుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ పింక్ కలర్ డ్రెస్‌లో సరికొత్త లుక్‌లో దర్శనం ఇచ్చింది. కుర్ర హీరోయిన్స్‌కు ఏ మాత్రం తీసిపోకుండా తన అందంతో మాయ చేస్తుంది ఈ చిన్నది.





# సోషల్‌మీడియాలో ఫొటోలతో మేఘాఆకాశ్ హల్‌చల్

టాలీవుడ్ హీరోయిన్ మేఘా ఆకాష్‌కు యూత్‌లో మంచి ఫాలోయింగ్ ఉందన్న సంగతి తెలిసిందే. కొన్నాళ్లుగా సినిమాల్లో సైలెంట్ అయిన ఈ బ్యూటీ సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్‌గా ఉంటుంది. ఏ అమ్మడి అందానికి కుర్రాళ్ళు ఫిదా అవుతున్నారు. నితిన్ నటించిన లై సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది ఈ బ్యూటీ. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ కాగా.. అందం, అభినయంతో మంచి మార్కులు కొట్టేసింది మేఘా. మొదటి సినిమాతోనే తెలుగు అడియన్స్ కు దగ్గరైంది. కానీ ఆ తర్వాత కథానాయికగా అనుకున్నంతగా అవకాశాలు మాత్రం రాలేదు. ఈ మూవీ తర్వాత మరోసారి నితిన్ సరసన ఛల్ మోహన్ రంగ చిత్రంలో నటించినప్పటికీ ఈ మూవీ కూడా నిరాశపరిచింది. కానీ నటన పరంగా మేఘా ఆకట్టుకుంది. దీంతో ఈ అమ్మడుకు తెలుగులో ఆఫర్స్ రాకపోవడంతో కోలీవుడ్ షిఫ్ట్ అయ్యింది. తమిళంలో వరుస సినిమాలు చేస్తూ అక్కడే టాప్ హీరోయిన్‌గా మారింది. అప్పుడప్పుడు తెలుగులో ఒకట్రెండు చిత్రాల్లో మెరిసింది. కొన్నాళ్లు గ్యాప్ తీసుకున్న మేఘా ఆకాష్ రాజా రాజ చోర.. డియర్ మేఘా, గుర్తుందా శీతాకాలం, ప్రేమదేశం, రావణాసుర, మనుచరిత్ర వంటి చిత్రాల్లో నటించింది. ఈ సినిమాలకు పాజిటివ్ రెస్పాన్స్ వచ్చినప్పటికీ మేఘాకు సరైన బ్రేక్ మాత్రం రాలేదు. సోషల్ మీడియాలో నిత్యం ఏదోక ఫోటో షేర్ చేస్తూ ఫాలోవర్లకు టచ్‌లో ఉంటుంది.



# మత్తేక్కిస్తున్న వామికా గబ్బి

సోషల్ మీడియాలో ఎవరు ఎప్పుడు ట్రెండ్ అవుతారో చెప్పలేం. అలా ఈ హాట్ బ్యూటీ ఇప్పుడు యమా ట్రెండింగ్ అవుతోంది. ఈ బ్యూటీ ఓరకంటతో చూస్తున్న ఫోటోలు నెట్టింట తెగ ట్రెండ్ అవుతోంది. ఇంతకీ ఆమె ఎవరా అని అనుకుంటున్నారా.! కేవలం ఒకే ఒక్క తెలుగు సినిమా చేసిన ఈమె మరెవరో కాదు.. వామికా గబ్బి. సుధీర్ బాబు హీరోగా తెరకెక్కిన 'భలే మంచి రోజు' సినిమాతో టాలీవుడ్‌కి పరిచయమైంది. ఈ మూవీ కమర్షియల్‌గా ఫెయిల్ కావడంతో వామికా మళ్లీ తెలుగులో మరే చిత్రంలో నటించలేదు పంజాబీ, హిందీ, మలయాళం, తెలుగు సినిమాల్లో నటించింది వామికా గబ్బి. 2007లో 'జబ్ వి మెట్' సినిమాతో సినీ ఇండస్ట్రీలోకి వచ్చినా.. ఇప్పటివరకు ఈ బ్యూటీకి సరైన బ్రేక్ దక్కలేదు. 2023లో 'ఖుఫియా' అనే హిందీ సినిమాతో వామికా బాగా ఫేమస్ అయింది. ఈ చిత్రంలో ఆమె నటించిన బోల్డ్ సీన్స్ సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అయ్యాయి. దాంతో ఈ బ్యూటీకి క్రేజ్ కూడా డబుల్ అయ్యింది. తాజాగా వరుణ్ ధావన్ హీరోగా వచ్చిన 'బేబీ జాన్' మూవీతో ప్రేక్షకులను పలకరించింది. ఇందులో వామికా.. టీచర్ పాత్రలో నటించి తన నటనకు గానూ మంచి మార్కులు తెచ్చుకుంది. ఇక అడివి శేష్ హీరోగా వస్తోన్న 'గూఢచారి -2' సినిమాతో మరోసారి తెలుగులో రీ-ఎంట్రీ ఇవ్వనుంది.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463